18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 26 డిశంబర్ 2024 | పేజీలు 13

## వైయస్ జగన్మోహన్ రెడ్డిని
# కలిసిన హీరాపురం ఫయాజ్ బాషా



**తాడిపత్రి, మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గంలో పర్యటిస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం వైయస్ఆర్సీపీ రాష్ట్ర మైనారిటీ నాయకులు, ఫయాజ్ భాషా ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ భాష మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ఆయన తాడిపత్రి నియోజకవర్గంలోని పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం.

## పురాతన ఆలయాలను..
# పరిరక్షించుకుందాం..

▸▸పట్టణ ప్రజలకు జేసీ పిలుపు ▸▸పట్టణంలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి



**తాడిపత్రి, మేజర్‌న్యూస్ :** పురాతన ఆలయాలను పరిరక్షించుకుందాం అంటూ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని పెన్నానది ఒడ్డున వెలసిన బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని బుధవారం సందర్శించారు. ముందుగా ఆయన శివపార్వతుల దర్శించుకున్నారు. అనంతరం శిధిలావస్థలో ఉన్న ఆలయంలోని కళ్యాణ మండపానికి చేపడుతున్న మరమ్మత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివుడి ఆశీస్సులతో సెంట్రల్ ఆర్గాలజీ డిపార్ట్మెంట్ సహకారంతో కళ్యాణ మండప నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా కళ్యాణ మండప నిర్మాణానికి వెంటనే స్పందించిన ప్రభుత్వ అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నాం అన్నారు. అలాగే మండపంలోని కొన్ని రాతి పిల్లర్స్ తొలగించి వాటి స్థానంలో కొత్త పిల్లర్ల అమర్చడానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. పిల్లర్ల ఏర్పాటుకు సొంత నిధులు కేటాయిస్తామని ఆయన తెలిపారు. మండపంలో గ్రానైట్ బండలు పరచడానికి దాతలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అలాగే ఉత్తర ద్వారం వద్ద ఉన్న గోడను కూడా అనుమతిస్తే త్వరలో మరమ్మతులు చేపడతామని తెలిపారు. అధికారులు అనుమతులు ఇస్తే సొంత నిధులు కేటాయించి అభివృద్ధి చేయడానికి ఎందాకైనా సిద్ధమన్నారు. పట్టణంలోని పురాతన ఆలయాలను సుందరీకరణగా తీర్చిదిద్దడమే

## సెక్యూరిటీ సిబ్బంది
# నిర్లక్ష్యం !

▸▸ చోరీలకు నిలయంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి
▸▸ చోరీలు జరుగుతున్నా పట్టించుకోని ఆసుపత్రి వర్గాలు
▸▸ చోరీల ప్రమేయంలో వారి పాత్రపై అనేక అనుమానాలు




**అనంతపురం క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసు పత్రిలో జరుగుతున్న చోరీలు కట్టడి చేయడంలో ఉన్నతాధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇటీవల కాలంలో సెక్యూరిటీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఓ చిన్నారి మిస్ అయిన సంఘటన మరువక ముందే ప్రతి రోజు చోరీల పరంపరా కొనసాగుతోంది. దీనికి ప్రధాన కారణం అక్కడ విధులు నిర్వహించే సెక్యూరిటీ సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారంటూ తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్న నేపథ్యంలో వారిపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నిత్యం జరుగుతున్న చోరీలకు వారే ప్రధాన కారణం అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. ఎందుకు ప్రధాన కారణం కూడా ఆసుపత్రిలో ఉన్నతాధికారులుగా వ్యవహరిస్తున్న వారే వారికి పూర్తి మద్దతుగా ఉన్నారని దీంతో వారి వ్యవహారం మొత్తం కొనసాగుతోందని విమర్శిస్తున్నారు. గతంలో చిన్నపాటి ఫ్యాన్ చోరీకి గురైన సందర్భంలో అక్కడ విధులు నిర్వహించే సిబ్బందితో వాటిని రికవరీ చేయించారు. మరి లక్షలు విలువ చేసే టీవీ చోరీ అయితే ఎందుకో రికవరీ చేయించలేదని ప్రశ్నిస్తున్నారు.

-మిగతా 2లో

## బంగారు పతకాలతో..
# ఎమ్మెల్యే దగ్గుపాటి వద్దకు..



**అనంతపురం విద్య, మేజర్‌న్యూస్ :** అనంతపురం పేరు జాతీయ స్థాయిలో మారుమ్రోగాలని క్రీడాకారులకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. 68వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌లో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు అర్బన్ కార్యాలయంలో ఎమ్మెల్యేని కలిశారు. రైల్వే కోడూరులో జరిగిన కురాష్ రాష్ట్ర స్థాయి గేమ్స్‌లో అనంతపురంలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఏకంగా 30బంగారు పతకాలు సాధించి.. ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్‌గా నిలిచారు. వీరంతా త్వరలోనే జాతీయ స్థాయి పోటీలల్లో పాల్గొనున్నారు. వీరంతా బంగారు పతకాలతో ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిశారు. వీరిలో లక్ష్మీ సినర్జీ స్కూల్ విద్యార్థులు 12పతకాలు, కూడేరు కేజీబీవీ విద్యార్థులకు 8, గ్లోబర్ స్కూల్ వారికి 3, బుక్కరాయసముద్రం కేజీబీవీకి 3, తపోవనం జడ్పీ హైస్కూల్‌కి 3, మాంటిస్సోరి ఎలైట్ స్కూల్‌కు చెందిన ఒక విద్యార్థి

-మిగతా 2లో

## పేదల బతుకులపై..
# బెల్ట్ షాపుల దందా!




పచ్చని పల్లెల్లో బెల్ట్ షాపుల చిచ్చు
ఆకతాయిల వేధింపుల్లో గ్రామ ఆడపడుచులు
పవిత్ర స్థలాలలో మద్యం విక్రయాలు
చీకటి దందాకు తెరలేపిన సిండికేట్ ముఠా
కళ్ళుండి చూడలేని అధికారులు

**లేపాక్షి, మేజర్‌న్యూస్ :** ప్రజాస్వామ్యం ప్రజల పక్షం ప్రజలే నిర్మాతలు ప్రజలే పాలకులు వారి కోసం నా వంతు ప్రయత్నంగా విద్యాబుద్ధులు అక్షరమే ఆయుధంగా ప్రతిబిడ్డ చైతన్యం కావాలని అడుగడుగున విద్యాసంస్థలు నెలకొల్పితే అభివృద్ధిలో ఉన్న ప్రాంతం అడుగడుగునా నీరాజనాలు పట్టిన ఒకప్పటి ప్రజాపాలకుడు ప్రజల మనిషి నందమూరి తారక రామారావు ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గంలోని లేపాక్షి మండలంలో కాసుల సిండికేట్ నాయకులు ఆధ్వర్యంలో విచ్చలవిడిగా అక్రమ మద్యం బెల్ట్ షాపులు పచ్చని పల్లెలపై విషం జుమ్మతు చస్తే పెన్షన్ ఇస్తాం, రోజు తాగితే కాసులు ఇస్తారని, నినాదంతో ఇష్టారాజ్యంగా ఊరికో నాలుగు అక్రమ బెల్ట్ షాపుల నిర్వహిస్తున్న తీరుపై ప్రజలు పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తున్న తీరు మండల వ్యాప్తంగా చోటుచేసుకుంది. 2024లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం మద్యం షాపుల నిర్వహణపై చట్టబద్ధతగా నిర్వహించి లాటరీ నిర్వహిస్తే దుకాణం దక్కిన వ్యక్తిపై దౌర్జన్యకాండకు దిగిన కొంతమంది సిండికేట్ నాయకులు మద్యం దుకాణాన్ని దక్కించుకున్నారు. అయితే నిర్వహణలో మాత్రం సొంత కాసుల ప్రయత్నానికి పల్లెలపై గాలం వేసి సీసాలను పంపి పల్లెల్లో చీకటి దందాకు తెర లేపారు. ఎక్కడ చూసినా దేవాలయాలు పాఠశాలలో అంగన్వాడీలు

-మిగతా 2లో

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ఇద్దరికి తీవ్ర గాయాలు



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండలం నాయనపల్లి గ్రామ శివారులో రెండు బైకులు ఢీకొని ఘోర ప్రమాదం చోటుచేసుకుంది.రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఈ ఘటన చోటు చేసుకుంది.నాయనపల్లి వైపు నుండి వస్తున్న ద్విచక్ర వాహనంలో వస్తున్న వారిని నార్పల నుండి వస్తున్న గుర్తు తెలియని వ్యక్తులు ఢీకొట్టి పారిపోయారు.ఈ ప్రమాదంలో నార్పల సుల్తాన్ పేటకు చెందిన గూడపురెడ్డి లక్ష్మిరెడ్డి, వెంకటేష్ తీవ్రంగా గాయపడ్డారు. లక్ష్మిరెడ్డి ఆరోగ్య పరిస్థితి విషమిం చడంతో ఆయనను అనంతపురం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.నార్పల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## భాష్యం విద్యాసంస్థల్లో క్రిస్మస్ వేడుకలు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జీసస్ నగర్ భాష్యం విద్యాసంస్థల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి విద్యార్థులు శాంటా క్లాస్ వచ్చి ఆకట్టుకున్నారు. భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ డైరెక్టర్ హనుమంతరావు రాయలసీమ సీఈఓ అనిల్ కుమార్, అనంతపురం జోన్ జెడ్ఈఓ రవివర్మ ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు జీసస్ యొక్క ఔనత్యం గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హెచ్ఎం సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఎస్సీ కాలనీలు, గిరిజన తండాలలో ఎస్సీ ఎస్టీల పై కుల వివక్ష ,దాడులు,భూ ఆక్రమణలు జరుగుతున్నాయని జిల్లా పోలీస్ అధికారులు స్పందించి ఎస్సీ ఎస్టీలకు అండగా నిలవాలని జిల్లా, డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మన ట్రైన్ కమిటీ సభ్యులు చెరుకూరి గంగులయ్య రాంప్రసాద్ నాయకులు కోరారు. ప్రతినెల 30వ తేదీన సివిల్స్ రైట్స్ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహిస్తున్నారని, కానీ ఎస్సీ ఎస్టీలు తమకు జరిగిన అన్యాయాన్ని కేసుల రూపంలో తయారు చేస్తే పోలీసులు కేసులు నమోదు చేసి వెంటనే పార్ట్ వన్ సి ఆర్ పి ఎస్ కింద స్టేషన్ జరుగుతోందని వాపోయారు. తలుపుల, ఒడిసి మండలాల్లో పలువురు ఎస్సీ ఎస్టీల పై దాడులు జరిగా యని అధికారులు నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. ఎస్సీ ఎస్టీల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా జిల్లా పోలీసు అధికారులు, జిల్లా కలెక్టర్ చూపాలని వారి కోరారు.

## రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణ రెడ్డిని సన్మానించిన వైసిపి నాయకులు

### - 27న నిర్వహించే పోరుబాటను విజయవంతం చేయండి



శింగనమల,మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన గార్లదిన్నె నారాయణరెడ్డిని శింగనమల నియోజకవర్గ వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు అనంతపురం మాజీ మార్కెట్ చైర్మెన్ నార్పల సత్యనారాయణ రెడ్డి ,వైసిపి సీనియర్ నాయకులు తరిమెల వంశీ గోకుల్ రెడ్డి,బిసి రమేష్ గౌడ్ , చామలూరు రాజగోపాల్ ఫ్లవర్ బొకే అందించడంతో పాటు శాలువాతో సన్మానించి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో కీలక పాత్ర పోషిస్తామని సూచించారు. ఈనెల 27వ తేదీన విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. పార్టీలో కష్టపడిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని తెలియజేశారు. రైతు విభాగం జిల్లా అధ్యక్షులు నారాయణ రెడ్డి మాట్లాడు తూ అన్నం పెట్టే రైతన్నకు అన్ని విధాలుగా అండగా ఉంటూ ,రైతులు వారి సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు , రైతులు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

### - ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ఆర్టీవో కార్యాలయం రోడ్డులో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో నగరానికి చెందిన ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం మధ్యాహ్నం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో నగరానికి చెందిన తీర్థన్, సుమంత్ అనే ఇద్దరికీ గాయాలయ్యాయి. వారిలో సుమంత్ పరిస్థితి అత్యంత విషమంగా ఉండడంతో హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి స్థానిక ఆటో డ్రైవర్లు తరలించారు. సుమంత్ పరిస్థితి విషమించడంతో నగరంలోని ప్రైవేటు ఆసుపత్రికి హుటాహుటి న తరలించారు. సంఘటనకు సంబంధించి ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బంగారు పతకాలతో ఎమ్మెల్యే దగ్గుపాటి వద్దకు..

(మొదటి పేజీ తరువాయి)

బంగారు పతకాలు వచ్చాయి. వీరందరితో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా ముచ్చటించారు. క్రీడల్లో రాణిస్తూ ఇలా బంగారు పతకాలు సాధించడం గొప్ప విషయమన్నారు. అందునా ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు కూడా పతకాలు తీసుకొచ్చినందుకు ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మీరు ఇక్కడితో ఆగకూడదని.. జాతీయ స్థాయిలో కూడా రాణించి.. ఏపీ సత్తా చాటాలని సూచించారు. అనంతపురం క్రీడాకారుల గురించి జాతీయ స్థాయిలో చర్చించుకునే విధంగా చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి క్రీడాకారులతో అన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ బలిజ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, మాజీ కార్పొరేటర్ పావురాల శేఖర్, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ సిబ్బంది నిర్లక్ష్యం!

(మొదటి పేజీ తరువాయి)

**నిత్యం ద్విచక్ర వాహనాల చోరీ..**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో అనునిత్యం ద్విచక్ర వాహనాల చోరీ పరంపర కొనసగుతోంది. వీటిపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం తమ ఆధిపత్యం చలాయించుకునేందుకు సెక్యూరిటీ సిబ్బందిని పావుగా వాడుకొని తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారంటూ విమర్శిస్తున్నారు. చోరీలు కట్టడి చేయాల్సిన వారు తీవ్ర నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో వారిపైనే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వారు తమ విధులను సక్రమంగా నిర్వర్తించకుండా విధులను గాలికి వదిలేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తీవ్రంగా మండిపడుతున్నారు.

ఆసుపత్రికి వచ్చే రోగుల బంధువులపై మాత్రం నిత్యం దూషణలకు దిగడం వారిని కొట్టడం, వారిపై చేయి చేసుకోవడం వీరి ప్రధాన విధిగా మారింది. వీరికి వత్తాసు పలుకుతూ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని క్యాజువాలిటీలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి ఓ వైద్యుడు కట్టెలను బహుమతిగా ఇచ్చారు. ఈ అంశం తీవ్ర దుమారం రేపింది. వారు సెక్యూరిటీ సిబ్బంది లేక రౌడీలుగా వ్యవహరిస్తున్న వారిపై సాధారణమైన ప్రజలపై అజామామిషీ చలాయించే విధంగా వారు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర విమర్శలకు గురిచేస్తున్నది.

ఇటీవల కాలంలో పోతన్న అనే ఓ సెక్యూరిటీ సూపర్వైజర్ ఏకంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో తప్పుడు వ్యవహారంతో ఏకంగా తప్పుడు నివేదిక అందించి అధికారులను సైతం తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారు. ఇలా అనేక సమస్యలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కొనసాగుతున్న నేపథ్యంలో వాటిని కట్టడి చేయాల్సిన అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో తూగుతూ సెక్యూరిటీ అడుగులకు మడుగులు ఒత్తుతున్నారు. వారి వ్యవహారంపై కూడా త్వరలోనే పెద్ద ఎత్తున కథనాలను ప్రచురిస్తాం.

## పేదల బతుకులపై బెల్ట్ షాపుల దందా!

(మొదటి పేజీ తరువాయి) :

ప్రభుత్వ కార్యాలయాలు ప్రజా సంఘాల భవనాలలో సాయంత్రమైం దంటే ఆకతాయిలా అల్లరి చేష్టలు వినపడుతున్నాయి. కొన్ని పంచాయితీలలోని జడ్పీ హైస్కూల్ దగ్గర సాయంత్రం బడి వదిలారు అంటే తాగుబోతుల వేధింపులు విద్యార్థులపై జరుగుతున్నట్టు సమా చారం లేపాక్షి మండల వ్యాప్తంగా ఉన్న 40 గ్రామాలలో సుమారు 48 బెల్ట్ షాపులు ఉన్నాయంటే ఏ ప్రాంతంతో ఈ మండలాన్ని పోల్చాలో ప్రజలే నిర్ణయించుకోవాలి. సాయంత్రమైందంటే ఆకతాయిల మధ్య మత్తులో మహిళలపై వేధింపులే కాదు దుష్ట చర్యలకు పాల్పడుతున్నట్టు పల్లెల్లో సమాచారం. ఆడపడుచుల భద్రత కరువైన మండలం పై ఎవరు చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే. కష్టాన్ని నమ్ముకొని జీవనం సాగించే ఈ ప్రాంతంలో సీసాల సవ్వడికి చీప్ లిక్కర్ దండ భారీగా పెరిగింది. లేపాక్షి లోనే మద్యం దుకాణంలో ప్రభుత్వ ధరల కంటే 20 నుండి 30రూపాయలు ఎక్కువ వసూలు చేస్తుంటే పల్లెల్లో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాప్‌లో 40నుండి 50రూపాయలు పేద ప్రజల రక్తాన్ని పీల్చేస్తున్నారు. మండల పరిధిలోని కొండూరు కల్లూరు పులమతి సిరివరం మానేంపల్లి చోళ సముద్రం గ్రామాలలో ఒకటి నుండి ఐదు షాపుల నిర్వహణ జోరందుకుంది. వీటిపై కనీస దాడులు చేసి చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత అధికారులు ముడుపుల మత్తులో నిర్వాహలకు చుట్టాలుగా మిగిలారు. పురం అంటేనే నంద మూరి బాలకృష్ణ అడ్డగా చెప్పుకునే ఈ ప్రాంతంలో విద్యాబుద్ధులు సాంస్కృతిక సాంప్రదాయ కళా నైపుణ్యం హస్తకళ వైభవం ఆడపడుచుల భద్రతా వలయాలు ఉండాల్సిన మండలంలో అక్రమ దందాల స్థావరాలు ఉండడం ఎంతవరకు సమన్వయసమని పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. అయితే ఎమ్మెల్యే బాలకృష్ణ పేరు చెప్పుకొని అక్రమ దందా జరుగుతున్నట్టు మరి కొంతమంది తెలుగుదేశం నాయకులు చర్చించుకోవడం గమనార్హం ఇప్పటికైనా లేపాక్షి మద్యం విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పేద కుటుంబాలను మంచి మార్గంలో నడిపిస్తే మరింత భవిష్యత్ కానీ మద్యపు నిలయాలుగా మారిస్తే ప్రాణాలకు ప్రమాదమని పల్లె ప్రజలు మొత్తుకుంటున్నాయి.

### ఎక్సైజ్ సీఐ లక్ష్మిదుర్గయ్య వివరణ

బెల్టు షాపుల నిర్వహణపై ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్యను వివరణ కోరగా బెల్ట్ షాపులు మండలంలో ఎక్కడ లేవని ఎక్కడైనా ఉంటే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా ప్రస్తుతం మా సిబ్బందితో ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు.

## ఘనంగా అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకలు



తాడిపత్రి మేజర్ న్యూస్: భారత మాజీ ప్రధాని, భారత రత్న శ్రీ అటల్ బిహారీ వాజ్ పేయి 100 వ జయంతి ఈ కార్యక్రమంని బిజెపి పట్టణ మహిళా అధ్యక్షు రాలు విజ య లక్ష్మి అధ్వర్యంలో తాడి పత్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ..దేశం కోసం తన జీవితాన్ని త్యజించిన ధృవతార, యుగ పురుషుడు, త్యాగశీలి , తాత్వికుడు రచయిత, కవి, భరతమాత ముద్దుబిడ్డ భారత మాజీ ప్రధాని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి , భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ రంగనాథ్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ తాడిపత్రి పట్టణ అధ్యక్షుడు మైదుకూరు ఆంజనేయులు, భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చ రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ , రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ వై రామాంజనేయులు, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు రంగనాయకులు, సంచార జాతుల జిల్లా కన్వీనర్ వీరభద్ర య్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు అమరవాణి, ఓబిసి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవ కుమార్, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకంబగిరి ఓబులారెడ్డి పాల్గొన్నారు..

## పురాతన ఆలయాలను పరిరక్షించుకుందాం

(మొదటి పేజీ తరువాయి) :

తమ లక్ష్యం అన్నారు. అభివృద్ధి కోసం తాడి పత్రి ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని ఉమ్ము చేయనని వారికి రుణపడి ఉంటానని అన్నారు. ప్రాణం ఉన్నంతవరకు ఊరికి సేవ చేస్తానని తెలిపారు.

**షాప్ యజమానులకు జేసీ సూచనలు**

అనంతరం పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిసర ప్రాంతాలలో పర్యటించారు. షాప్ యజమానులకు కొన్ని సూచనలు తెలియజేశారు. షాపు పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. షాపుకు వచ్చే వ్యాపారస్తులు వాహనాలను ఎక్కడపడితే అక్కడ రోడ్డుకు అడ్డంగా నిలపకుండా క్రమ పద్ధతిలో నిలిపే విధంగా షాపు యజమానులు బాధ్యత వహించాలన్నారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## ప్రజల పక్షాన పోరాడుతున్న పత్రిక 'సూర్య'

**-టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి చేత క్యాలెండర్ ఆవిష్కరణ**



**గుంతకల అర్బన్, మేజర్ న్యూస్ :** ప్రజల పక్షాన పోరాడుతూ అనేక సమస్యలను అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళుతున్న పత్రిక సూర్య అని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ వైస్ చైర్మన్, మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు బిఎస్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గుంతకల్లు పట్టణంలోనే ఆయన కార్యాలయంలో బుధవారం నేటి దినపత్రిక సూర్యా క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాల నుంచి సూర్య దినపత్రిక ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల పక్షాన పోరాడుతున్న పత్రిక అని అన్నారు. ఇలాంటి పత్రికను స్థాపించిన చైర్మన్ నుకారపు సూర్య ప్రకాష్ రావుకి, సూర్య దినపత్రిక సిబ్బందికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. సూర్య దినపత్రిక క్యాలెండర్ ప్రతి ఒక్కరికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెంచలపాడు వెంకటేశు, పెన్నయ్య, సిబ్బంది గుమ్మనూరు నాగార్జున, నూరు మహమ్మద్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవాణి ప్రార్థన మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండల కేంద్రంలో గల విశ్వవాణి ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మంగళవారం రాత్రి విశ్వ వాణి ప్రార్థన మందిరాన్ని విద్యుత్ దీపాల అలంకరణలతో అలంకరించి, వందలాది మంది విశ్వాసులతో, ఏసుక్రీస్తు ప్రభువు జన్మదినం సందర్భంగా రాత్రంతా సువార్త ప్రకటించడం జరిగింది. బుధవారం ఉచర్చి నందు ఏసు క్రీస్తు ప్రభువు జననం పాపుల రక్షణ కొరకు, శాంతి సమాధానం, త్యాగం దయాగుణం, కరుణ క్షమాగుణం వంటి సోదర భావాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలందరూ ఏసుక్రీస్తు ప్రభువు చూపిన సన్మార్గంలో నడవాలని, విశ్వ వాణి సంఘ కాపరి పాస్టర్ రెవరెండ్ లక్ష్మన్న తెలియజేశారు. స్థానిక విశ్వవాణి ప్రార్థన మందిరం సంఘ పెద్దలు టైగర్ వన్నూరు స్వామి మాదిగ, నాగభూషణ ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ జమీందారులు సుధాకర్, ఆంజనేయులు, కుసుమగిరి రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈఓ కుందుర్పి మండల మలయనూరు మూర్తి, మాజీ జెడ్పిటిసి గురు ప్రసాద్, నగేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వాసులు ఆర్ఎస్ నాగభూషణ, గంపల రామకృష్ణ, అంజనప్ప, రిటైర్డ్ టీచర్ తిప్పేరుద్రప్ప మొదలగు వారు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు స్ఫూర్తిదాయకం

**-తెదేపా కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కరుణామయుడు ఏసుక్రీస్తు బోధనలు స్ఫూర్తిదాయకమని, మానవాళికి శాంతి, సోమరస్యం, సోదర భావం సందేశాలను క్రీస్తు ఇచ్చారని వాటిని మన జీవితాల్లో అనుసరించాలని తెదేపా మండల కన్వీనర్ విజయభాస్కర్, రాష్ట్ర ఇరిగేషన్ మాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం, పార్టీ ఎస్సీ భాగం నాయకులు వరప్రసాద్, వార్డు సభ్యుల రామాంజనేయులు క్రిస్మస్ సందేశం ఇచ్చారు. స్థానిక తెదేపా కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు కేకు కోసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నాయకులు మాట్లాడుతూ క్రైస్తవుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, వారికి అన్ని విధాల తోడ్పాటు అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఎం. రామాంజనేయులు, దండా కృష్ణ ప్రసాద్, శంకర సుదర్శన్, తాజుద్దీన్, ప్రభాకర్, ఇంద్రావతి మాజీ సర్పంచ్ ఎర్రగుంట్ల వెంకటేశులు, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, కురుబ రమేష్, మోపిడి గోవిందు, చంద్ర బోస్, ఈడిగ వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని జయంతి వేడుకలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** మాజీ ప్రధాని భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు వాజపేయి 100 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కనేకల్ నందు శ్రీ చిక్కనేశ్వర స్వామి కళ్యాణ మండపము నందు బిజెపి మండల అధ్యక్షులు మల్లయ్య చౌదరి మరియు బిజెపి మాజీ మండల అధ్యక్షుడు కురుబ తిప్పేస్వామి బిజెపి సీనియర్ నాయకులు కే రవికుమార్ మరియు నాగభూషణ, కే.క్రాంతి కుమార్, హనుమంత రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# కడదరకుంటలో సిసి రోడ్లు, తారు రోడ్ల అభివృద్ధిపనులు

**ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు శ్రీధర్ చౌదరి ప్రత్యేక కృతజ్ఞతలు**





**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం స్థానిక కూడేరు గ్రామపంచాయతీ పరిధిలోని కడదరకుంట గ్రామం నందు తెదేపా నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ చౌదరి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవును కలిసి కడదరకుంట గ్రామమునందు ఎన్నికల ప్రచారంలో భాగంగా కడదరకుంట గ్రామానికి ఇచ్చిన వాగ్దానాలను శ్రీధర్ చౌదరి ఆధ్వర్యంలో సిసి రోడ్లు, కూడేరు నుండి తారు రోడ్డు అభివృద్ధి కార్యక్రమాలు జరగాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే మంత్రి పయ్యావుల కేశవ్ స్పందించి కడదరకుంట గ్రామం నందు సిసి రోడ్లకు, గ్రామీణ ప్రాంతాలకు తారు రోడ్డు మంజూరు చేసి అభివృద్ధి పనులు వేగవంతముగా జరుగుతున్న సందర్భముగా కడదరకుంట గ్రామ ప్రజలు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరికి, ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, కూడేరు నుండి కడదరకుంట రోడ్డుపై ప్రయాణం చేయాలంటే, గతంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఎన్నో సంవత్సరాల క్రితం, వేసిన మా గ్రామంలోకి వెళ్లి రోడ్డు, తారు రోడ్డు గుంతలమయముత అధ్వాన స్థితిగా తయారైందని, ఈ రోడ్డు నందు ప్రయాణం చేసేపలు వాహనదారులు యాక్సిడెంట్ కావడం, కొంతమంది ప్రమాదానికి గురై మరణించడం జరిగిందని, ఈ ఇబ్బందులను గమనించిన శ్రీధర్ చౌదరి, మంత్రి కేశవ ద్వారా నిధులు మంజూరు చేయించి పనులు వేగవంతముగా జరుగుతున్నాయని, పయ్యావుల కేశవకు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాసులకు, అభివృద్ధి పనులకు ముందుండి మా గ్రామానికి చేయూతనిస్తున్న, ఇందుకు కారణం శ్రీధర్ చౌదరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ కడదరకుంట గ్రామ ప్రజల సంతోషాన్ని వ్యక్తం చేశారు. గుండారుపు శ్రీధర్ చౌదరి అన్న ప్రత్యేక చొరవ తీసుకుని రోడ్డు పనులు వేగవంతం జరుగుతున్నాయని, నూతన సంవత్సరం 2025 సంక్రాంతికి, ఆ తర్వాత జరిగే ఊరు దేవర కార్యక్రమానికి మా గ్రామానికి వచ్చే బంధుమిత్రులు, ప్రభుత్వ అధికారులకు, గ్రామ యువత, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు

**సర్వమానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన యుగకర్త యేసుక్రీస్తు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అన్ని చర్చిలలో క్రిస్మస్ వేడుకలను పాస్టర్లు, క్రిస్టియన్ సోదరులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. పాస్టర్లు మాట్లాడుతూ సర్వమానవాళికి శాంతి సందేశాన్ని ఇచ్చిన యుగ కర్త యేసుక్రీస్తు అని పాస్టర్లు తెలిపారు. ముందుగా చర్చిలలో పాస్టర్లు, క్రిస్టియన్ సోదరులతో కేక్ ను కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రేమ మార్గంలో ఎవరి మనసునైనా జయించవచ్చునని యేసుక్రీస్తు నిరూపించాడని, కర్తవ్యం, ప్రేమ, కరుణ, సహనం, దయ, త్యాగం, ప్రతి ఒక్కరిలో అలవర్చుకోవాలన్నారు. అనంతరం యేసుక్రీస్తు ఆశీర్వాదాలను పాస్టర్లు, క్రిస్టియన్ లకు అందించారు. చర్చిల దగ్గర పాస్టర్లు, క్రిస్టియన్ సోదరులు ప్రత్యేకంగా కలిసి సందడిగా గడిపారు.

## వైభవంగా క్రిస్మస్ వేడుకలు




**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ నందు క్రిస్మస్ పండగ సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్న చర్చల్లోనూ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి నుండి బుధవారం సాయంత్రం వరకు క్రిస్మస్ వేడుకలు జరిగాయి. బుధవారం రోజున పాస్టర్ జాషువా వారి ఆధ్వర్యంలో మరియు బండేమూలలో ఉన్న అంత్యకాలపు ప్రార్థన మందిరం నుంచి భక్తులు ఊరేగింపుగా కనేకల్ గ్రామం పురవీధుల్లో ర్యాలీగా బయలుదేరి ఏసు ప్రభు భక్తి పాటలు పాడుతూ వివిధ రకాల క్రిస్మస్ తాత దుస్తులు ధరించి ప్రజల అందర్నీ ఆకట్టుకున్నారు.

## మద్యం మత్తులో లారీ డ్రైవర్.. ఒకరు మృతి



**గుత్తి, మేజర్ న్యూస్ :** మద్యం మత్తులో డ్రైవర్ నడుపుతున్న లారీ దూసుకుపోవడంతో ఒక నిండు ప్రాణాన్ని బలికొన్న సంఘటన తోండపాడు గ్రామంలో చోటుచేసుకుంది. మండలంలోని తోండపాడు గ్రామంలో బుధవారం సాయంత్రం లారీ డ్రైవర్ మద్యం మత్తులో లారీ నిర్లక్ష్యంగా నడపడం తో బాస్కర్ (34)అనే బేల్దారి అక్కడ అక్కడే మృతి చెందారు. మండలం లోని యంగన్నపల్లి గ్రామానికి చెందిన బాస్కర్ తమ కూలీలు తో పని ముగించుకోని తోండపాడు గ్రామంలోని వాటర్ ప్లాంట్ లో నీళ్లు తాగి వస్తున్న సమయంలో గుత్తి నుండి తాడిపత్రి వైపు వేళ్తున్న లారీ వాటర్ ప్లాంట్ వైపు దూసుకపోవడంతో బాస్కర్ ను డీ కోనడంతో అక్కడి అక్కడే మృతి చెందారన్నారు. ఈ సంఘటన తెలుసుకున్న ఏస్ఐ సురేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ప్రమాదానికి గురైన లారీనీ అదుపులోకి తీసుకున్నారు. మృతినికి కూతురు, కూమారుడు ఉన్నట్లు తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశామన్నారు.

## ఘనంగా మహాగణపతి ధ్వజస్తంభ ప్రతిష్ట,మండల పూజోత్సవం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప స్థానిక శ్రీ విఘ్నేశ్వర ఆలయంలో కేరళ పండితులు సరున్మోహన్ తంత్రి వారి ఆధ్వర్యంలో శ్రీ మహాగణపతి ధ్వజస్తంభ ప్రతిష్టా, మండల పూజోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం నుంచి స్వామివారికి శ్రీగణపతి హోమం, విశేష కలశపూజ, గణపతి "బ్రహ్మకలశాభిషేకం" (నవ కలశాభిషేకం" పంచగావ్యాభిషేకం, అష్టాభిషేకం) విశేష అలంకార పూజలు నిర్వహించి, తదనంతరం విద్యా రాజగోపాల మంత్రార్చన(పరీక్ష సన్నద్ధలకు విద్యార్థుల విశేష పూజ) నిర్వహించారు. సాయంకాలం 5గంటలకు మహా పుష్పాభిషేకం కనుల పండుగ నిర్వహించారు వేద పండితులు వచ్చిన భక్తులు సాయంత్రం 6గంటలకు విశేష లక్షద్వీపార్చన (దేవాలయ ప్రాణాంగమంతా దీపాలతో అలంకారం) విశేష అలంకార దీపారాధన కార్యక్రమం, స్వామివారికి మంగళహారతి నిర్వహించారు, వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పై కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పూజా కార్యక్రమంలో పాల్గొని శ్రీ విఘ్నేశ్వర స్వామి దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ ప్రాణాంగమంతా వచ్చిన భక్తులతో కిటకిటలాడింది.

# సర్వమానవాళికి శాంతి సందేశాన్నిచ్చిన యుగకర్త యేసు క్రీస్తు

## - క్రిస్మస్ వేడుకుల సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
## - అర్బన్ నియోజకవర్గ ప్రజలపై యేసు కృప ఉండాలని ఆకాంక్ష



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సర్వమానవాళికి శాంతి సందేశాన్ని ఇచ్చిన యుగకర్త యేసు క్రీస్తు అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపు రం నగరంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సప్తగిరి సర్కిల్ లోని ఎస్ఐయూ, జీసెస్ నగర్ లోని హెర్మోన్, సి ఎస్ ఐ హెూలీ ట్రినిటీ చర్చిలలో జరిగిన ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. పాస్టర్ల ఆయన్ని ప్రత్యేకంగా ఆశీర్వదించారు. అర్బన్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్లను, క్రిస్టియన్ సోదరులను ప్రత్యేకంగా కలిసి సందడిగా గడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ప్రేమ మార్గంలో ఎవరి మనసునైనా జయించవచ్చని యేసుక్రీస్తు చూపించారన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, ఆర్యవైశ్య సంఘం నాయకుడు తాటి మధు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా క్రిస్మస్ వేడుకలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : క్రీస్తు జన్మదినం సంద ర్భంగా బుధవారం క్రిస్మస్ పర్వదిన వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. మండల కేంద్రంలోని సి అండ్ ఐ జి మిషన్ చర్చితో పాటు పలు చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ విశిష్టతను పాస్టర్ రెవరెండ్ డాక్టర్ ఎంజి జయనందం వివరిం చారు. క్రైస్తవులు క్రిస్మస్ ప్రత్యేక గేయాలను ఆలపించారు. కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో చర్చి కార్యదర్శి దార్ల రాజశేఖర్, సంయుక్త కార్యదర్శి కె.బాల రాజు, సంఘ సభ్యులు ఎం.యు. వినయ్ కుమార్, టిఎం భారతి, సునీల్ కుమార్, ఎం యు రఘు కుమార్, టిఎం రాజకుమారి, ప్రభు కుమార్, ఎస్తేర్, ప్రభాకర్, రాజశేఖర్, పాల్గొన్నారు.

# ఘనంగా అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి వేడుకలు



తాడిమర్రి, మేజర్ న్యూస్ : తాడిమరి మండల కేంద్రంలో బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ గంగలకుంట గోపాలరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మొదటగా అటల్ బిహారీ వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నాము అని . దేశప్రగతి కోసం నిరంతరం తపించిన వ్యక్తి వాజ్ పేయి. తన నాయకత్వంతో నవ భారత నిర్మాణానికి బాటలు వేశారు. రాజకీయాల్లో గొప్ప విలువలు నెలకొల్పారు. వాజ్ పేయి శతజయంతి సందర్భంగా ఆయన ఆశయసాధనకు పునరంకితమవుదాం. అదే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని అన్నారు . అలాగే రామాపురం చంద్ర ఆధ్వర్యంలో అందరికీ అరటి పళ్ళు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోతలయ్య, భాస్కర్ నాయుడు , రామ్మోహన్ , రమణ , లక్ష్మీనారాయణ ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# యోగ థెరపీ కేంద్రమునకు భూమిపూజ



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలో యోగా చికిత్సాకేంద్రమునకు హిందూపురం నివాసి అమెరికాలో స్థిరపడి సామా కంపెనీ వ్యవస్థాపకుడు సీఈవో సురేష్ కట్టా వారి సహాయ సహకారాలతో శ్రీ మారుతి యోగాలయ నిర్మించుటకు సురేష్ కట్ట వారి కుటుంబ సభ్యులచే బుధవారం భూమి పూజ నిర్వహించారు. యోగ గురూజీ బద్రి నారాయణ మాట్లాడుతూ ఇచ్చట చిన్నపిల్లవాడి నుండి వృద్ధుల వరకు యోగా చికిత్స చేయుదమని ప్రతినిత్యము వైదిక పద్ధతితో హెూమ నిర్వహించుటకు, నడకకు ట్రాక్ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సురేష్ కట్ట, రాధా సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్య సాయి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జే పి కే రామ్మోహన్, మున్సిపల్ కౌన్సిలర్లు డి ఈ రమేష్, రాఘవేంద్ర, రిటైర్డ్ సిరికల్చర్ ఆఫీసర్ శంకరప్ప, శ్రీ మారుతీ యోగా మందిరం కమిటీ వారు యోగ సాధకులు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# హిందూపురంలో అక్రమ మట్టి దందా?

## - పట్టించుకోని అధికారులు



హిందూపురం మేజర్ న్యూస్ : మున్సిపల్ పరిధిలోని ముదిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల కొంతమంది అక్రమ మట్టి దందా దారులుగా ఏర్పడి ఎక్కడపడితే అక్కడ మట్టి త్రవ్వి ట్రాక్టర్ల ద్వారా రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. మట్టి త్రవాలన్న, వాటిని రవాణా చేయాలన్న తప్పని సరిగా ప్రభుత్వ అనుమతి ఉండాలి .అయితే కొంతమందిఎలాంటి అనుమతులు లేకుండా పెన్నా నది నడిబొడ్డున జెసిబి యంత్రాలతో మట్టిని త్రవి ట్రాక్టర్ల ద్వారా రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నప్పటికీ సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మరికొన్ని సందర్భాల్లో కొన్ని ట్రాక్టర్ల మట్టికి అనుమతులు తీసుకొని అదనంగా మట్టిన తరలిస్తున్నట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ముదిరెడ్డిపల్లి ఉంది లో అధికార పార్టీకి చెందిన నాయకులను అడ్డుపెట్టుకొని అక్రమ మట్టి దందా సాగిస్తున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి .ఇదిలా ఉండగా బుధవారం ముద్దిరెడ్డిపల్లి సమీపంలో ఉన్న పెన్నా నదిలో బహిరంగంగా జెసిబి యంత్రం ద్వారా మట్టిని త్రవ్వి ట్రాక్టర్లతో మట్టిని రవాణా చేశారు. ఈ విషయం తెలుసుకున్న రాయల్టీ వారు అక్కడికి చేరుకొని మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను కొంతసేపు నిలిపివేశారు.రాయల్టీ రుసును చెల్లిస్తామని మట్టి రవాణా దారులు తెలపడంతో రాయల్టీ వారు అక్కడి నుండి వెళ్ళిపోయారు తిరిగి యధావిధిగా అక్రమంగా మట్టిని తరలించారు.

అక్రమ మట్టి దందా కొంతమందికి కల్పవృక్షంగా మారిందని చెప్పవచ్చు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని అక్రమ మట్టి దందాకు అడ్డుకట్ట వేసిన అవసరం ఎంతైనా ఉంది.

# పురంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో ఉన్న చర్చ్ లలో ఘనంగా క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని సిఅండ్ఐజి మిషన్ చర్చ్ 148/78లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చర్చిలో ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం డీకెన్ బోర్డు కమిటీ వారు పాస్టర్స్ క్రైస్తవ పెద్దలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఏసుక్రీస్తు చెప్పిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని, అహింస మార్గం ప్రతి ఒకరిని సన్మార్గం వైపు నడిపిస్తుందని తెలిపారు. అలాగే ప్రభువు యొక్క ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో పాడిపంటల పచ్చని పొలాలతో చల్లగా ఉండాలని విద్యార్థిని విద్యార్థులు మంచి విద్యతో ముందుకు పోవాలని ప్రభువును కోరారు. అనంతరం చర్చికి విచ్చేసిన వారికి భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కిరణ్ కుమార్, ప్రెసిడెంట్ అనిల్ కుమార్, సెక్రటరీ తలారి పాల్, ట్రెజరర్ మధుకర్, త్యాగరాజ్, ఎంఎఫ్ భాస్కర్, జోసెఫ్, విజయ భాస్కర్, పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని ప్రభువు కృపకు పాత్రులయ్యారు.

# పోతన్నను సస్పెండ్ చేశాం..

## - ఆసుపత్రి సెక్యూరిటీ మేనేజర్ రసూల్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సెక్యూరిటీ సూపర్వైజర్ గా పనిచేస్తున్న పోతన్నను ఈనెల 4వ తేదీని సస్పెండ్ చేశామని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సెక్యూరిటీ మేనేజర్ రసూల్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం సూర్య యాజమాన్యంతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈనెల నాలుగవ తేదీన సూర్య దినపత్రికలో ప్రచురితమైన కథనాన్ని తిరుపతికి చెందిన సెక్యూరిటీ సబ్ కాంట్రాక్టర్ బాల కుమార్ ఆదేశాల మేరకు అతనిని విధుల నుంచి పూర్తిగా తొలగించామని ఆయన స్పష్టం చేశారు. అతనిపై వివిధ రకాలైన ఆరోపణలు ఆసుపత్రి ప్రాంగణంలో వ్యవహరించిన తీరుపై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అతనికి తమ సెక్యూరిటీ యాజమాన్యానికి ఎలాంటి సంబంధం లేదంటూ ఆయన స్పష్టం చేశారు.

# హత్య కేసులో నిందితులు అరెస్ట్



తాడిపత్రి మేజర్ న్యూస్:తాడిపత్రి మండల పరిధిలోని రావి వెంకటాంపల్లి గ్రామంలో జరిగిన హత్య కేసులో నలుగురు నిందితులను రూరల్ పోలీసులు బుధవారం అరెస్టు చేసి, వారి వద్ద నుంచి ఒక బైక్, కత్తి, బండరాయి స్వాధీనం చేసుకున్నారు. రూరల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో సీఐ శివగంగాధర్ రెడ్డి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదే గ్రామానికి చెందిన పెద్దిరాజు, రంగనాయకులు వెళ్లేఐచర్ కు వంశీ క్లీనర్ గా వెళ్లేవాడని ఆ సమయంలో డబ్బులు విషయంలో మృతుడు వంశీ గొడవపడినట్లు తెలిపారు.ఈ విషయం మనసులో పెట్టుకొని రావి వేంకటాం పల్లి గ్రామానికి ఉరి బయట గల నారాయణ అగ్రికల్చర్ కాలేజి వెళ్ళే దారిలో మృత్యుడు వంశీ కంపచేట్లు కింద ఒంటరిగా కూర్చొని మద్యం తాగుతూ ఉండేవాడని, ఇదే అదునుగా చూసి పెద్దిరాజు, రంగనాయకులు వీరికి సపోర్టుగా రవికాంత్, వెంకటేష్ నలుగురు కలిసి కత్తితో, బండ రాళ్లతో దాడి చేసి హత్య చేసినట్లు ఆయన తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు సిఐ తెలిపారు.

# ఏపీఓ మంజునాథ్‌ను సన్మానించిన గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏపీఓగా ఇటీవల నూతనంగా నియమితులైన మంజునాథ్ ను గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్, ఖాదర్ బాషా లు ఘనంగా సన్మానించారు. సౌమ్యుడు, మితభాషి అయిన మంజునాథ్ ఏపీ ఒగా నియమితులు కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.



## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ..



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం బ్రాంచ్ ఆధ్వర్యంలో పట్టణంలోని గిరిజన బాలికల కళాశాల వసతి గృహంలో ఉన్న విద్యార్థులకు బుధవారం దుప్పట్లను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, స్టేట్ రెడ్ క్రాస్ సొసైటీ మెంబర్ కాపు రామచంద్రారెడ్డి , రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ లక్ష్మణ్ ప్రసాద్, ట్రెజరర్ మల్లికార్జున, మీనాక్షమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రవికాంత్ రమణ, ఎంసీ మెంబర్స్ డా. జనార్దన్ రెడ్డి, ఆలంబన జనార్ధన్, హాస్టల్ వార్డెన్ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థానానికి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పాల్గొని 50 మంది విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

## కేంద్ర హోం మంత్రి రాజీనామా చేయాలి

### - మైనార్టీ నాయకులు అమానుల్లా డిమాండ్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని, భారత జాతికి క్షమాపణలు చెప్పి పదవికి రాజీనామా చేయాలని అమానుల్లా ఆధ్వర్యంలో పట్టణం లో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. మహనీయుడు, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని, మహనీయుడు, రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం అయితే దశలవారీగా ఉద్యమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జమీల్, ఫయాజ్, సదుల్లా ఖాన్, ఫక్రుద్దీన్, గంగాధరప్ప, కోటిపన్న సంజీవప్ప, ట్యాంక్ జబి ఇలియాజ్, ఆయాజ్ ముబారక్, ఎండీ రఫీక్, రవి, ఇలియాజ్, జకావుల్లా తది తరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్స్ పలు సమస్యలపై...

## ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేత



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఎల్ఐసి ఏజెంట్స్ సమస్యలపై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల ని అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణకు యూనియన్ నాయకులు ఎల్ఐసి కడప డివిజనల్ జనరల్ సెక్రెటరీ కదిరప్ప ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్ సమస్యలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లతానని సాను అనుకూలంగా స్పందించారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం బ్రాంచ్ జనరల్ సెక్రెటరీ వి.వి.రమణారెడ్డి, అనంతపురం బ్రాంచ్ 2 ప్రెసిడెంట్ ఆదిశేషయ్య, జనరల్ సెక్రెటరీ జగదీష్ మరియు లియాఫి మెంబర్స్ మల్లికార్జున, అంజనప్ప, జై చంద్ర, త్రివిక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలకు హాజరైన ప్రభుత్వ విప్ కాలవ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా కరుణాపురంకు చెందిన ఎంఎస్ భాస్కర్ వినోదిని దంపతుల ఆహ్వానం మేరకు చిన్ననాటి మిత్రుడైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, తన చిన్ననాటి మిత్రుడు భాస్కర్ నివాసానికి విచ్చేశారు. వారి కుటుంబ సభ్యులతో కలిసి వారి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అలాగే భాస్కర్ కుటుంబ సభ్యులకు క్రిస్మస్ పండగ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను ఎమ్ ఎస్ భాస్కర్ వారి కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తనూజ్, తదితరులు పాల్గొన్నారు.



## ఏసు కృపా మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి గ్రామములోని యేసు కృపా మందిరంలో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏసు కృపా మందిర వ్యవస్థాపకులు బాసా రెడ్డి వారి నిజమైన నాగరాజు ప్రార్థనతో ప్రారంభించి సిస్టర్ లీనా దేబోరా ఆరాధన నిర్వహించారు. స్థానిక సంఘ కాపరి జి నవీన్ కుమార్ అధ్యక్షతన క్రిస్మస్ వేడుక దేవునికి మహిమకరముగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రెవరెండ్ డాక్టర్ ఎన్ కె జార్జ్ ,ఎబినేజర్ బైబిల్ కాలేజీ ఫౌండర్, బెంగళూరు మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రభువు ప్రేమాస్వరూపి ఈ లోకంలో ఉన్న ప్రజలను పాపముల నుండి రక్షించడానికి ఈ లోకానికి వచ్చాడని తెలిపారు. నీ పొరుగు వారిని ప్రేమించాలని పేదవారికి సహాయం చేయాలని చెప్పారు. అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు మాట్లాడుతూ అపవాది క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమయ్యాడని తెలిపారు. చీకటిలో ఉన్న వారిని దేవుడు వెలుగులోకి నడిపించడానికి ఏసుక్రీస్తు ప్రభువును ఈ లోకానికి



పంపించాడని తెలిపారు. అనంతరం పేదలకు వస్త్రాలు, బెడ్షీట్లు పంపిణీ చేశారు. సండే స్కూల్ పిల్లలు యాక్షన్ సాంగ్స్, స్కిట్స్ ద్వారా దేవుని నామాన్ని ఘనపరిచారు. ఈ కార్యక్రమంలో క్రిస్మస్ కేక్ కటింగ్ చేశారు. బ్రదర్ టైటాస్, బెంగళూరు,అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు,పాస్టర్ జాషువా జహంగీర్, పాస్టర్ రూఫస్ కుమార్ యేసు కృపా మందిర సంఘ సభ్యులు, సిస్టర్ లీనా దేబోరా పాల్గొన్నారు. అనంతరం క్రైస్తవులకు ప్రేమ విందుతో క్రిస్మస్ వేడుకలను ముగించారు.

## వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి బ్రహ్మారథోత్సవం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్త పల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి ఆలయ నిర్మాణ సంకల్పకులు, గురు స్వామి పచ్చార్ల ఆంజనే యులు నాయుడు ఆధ్వర్యం లో బుధవారం శ్రీ అయ్యప్పస్వామి బ్రహ్మరథోత్స వం వైభవంగా నిర్వహిం చారు. ముందుగా తెల్లవారు జామున శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారి మూల విరాట్ విగ్రహానికి ఆలయంలో పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి, తేరులో స్వామివారి పంచలోహ విగ్రహాన్ని కొలువు తీర్చి వడ్డివారిపల్లి, వైయస్సార్ సర్కిల్, మీసేవ కేంద్రం,బిఆర్ అంబేద్కర్ సర్కిల్, బస్టాండ్, పోలీస్ స్టేషన్ మీదుగా స్వామి వారి రథోత్సవం పురవీధుల్లో అంగరంగ వైభవంగా భక్తులకు దర్శన మిచ్చారు. అనంతరం ఆలయంలో 3500 మందికి మహా అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సహా భక్తులతో పాటు సహా పంక్తిలో పాల్గొ న్నారని తెలిపారు. స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పణ మండల కేంద్రంలో బుధవారం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి బ్రహ్మరథోత్సవం సందర్భంగా పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ చేతుల మీదుగా పట్టు వస్త్రాలు సమర్పిం చారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయు లు నాయుడు గురు స్వామి తెలిపారు. ప్రతి యేటా డిసెంబర్ 25 వతేది



స్వామివారి రథోత్సవం పురస్కరించుకుని పుట్టపర్తి ఆర్డీవో, ఆలయ నిర్మాణ సంకల్పకులు ఉభయ దారులుగా అయ్యప్పస్వామి వారికి నూతన వస్త్రాలు సమర్పించే ప్రక్రియ ఆనవాయి తీగా వస్తోందని, అందులో భాగంగా బుధవారం పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ చేతుల మీదుగా స్వామివా రుకి పట్టువస్త్రాలు సమర్పించినట్లు ఆలయ సేవకులు తెలిపారు. ఈకార్యక్ర మంలో ఎస్ఐ మల్లికార్జునరెడ్డి, కానిస్టేబుళ్లు, మాజీ సొసైటీ అధ్యక్షులు పిట్టా ప్రభాకర్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు టైలర్ నిజాం, ఆలయ సేవకులు భక్తులు పాల్గొన్నారు.

## క్రైస్తవలకు శుభాకాంక్షలు తెలిపిన జెసి ఉమారెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్: పట్టణంలోని భగత్ సింగ్ నగర్ బెరియా క్రిస్టియన్ అసెంబ్లీ చర్చి నందు క్రిస్మస్ వేడుకల్లో బుధవారం మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి సతీమణి జేసీ ఉమా రెడ్డి పాల్గొన్నారు. అనంతరం క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ఏసుక్రీస్తు బోధనలు ఎప్పటికీ ప్రపంచంలోని మానవాళికి మార్గదర్శకమని,యేసు ప్రభు చూపిన బాటలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 30వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున, మత పెద్దలు,క్రైస్తవలు పాల్గొన్నారు.

## జూదరులు అరెస్ట్

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని రాగే లింగనపల్లి గ్రామ పొలిమేరలో పేకాట జూదం ఆడుతున్న ఏడు మంది జూదరులను బుధవారం ఎస్సై వీరేశ్ తన సిబ్బందితో వెళ్లి దాడి చేసి ప ట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.3200 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు ఎస్సై వీరేష్ తెలిపారు. గ్రామాలలో పేకాట జూదం మట్కా కర్ణాటక మద్యం విక్రయాలు తదితర వాటిపై పోలీసులకు సమాచారం అందించాలని అట్టి వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్సై వీరేష్ తెలిపారు.

## జాతీయస్థాయి సబ్ జూనియర్ రన్నరప్‌గా ఆంధ్రా బాలికల జట్టు

### - తృతీయ స్థానంలో నిలిచిన బాలుర జట్టు

### - జమ్మూ వేదికగా విజయవంతంగా కొనసాగిన సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలు




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జాతీయస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీల రన్నరప్ గా ఆంధ్ర బాలికల జట్టు నిలిచింది. బాలుర జట్టు తృతీయ స్థానం దక్కించుకుంది. జమ్మూ వేదికగా ఈనెల 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జమ్మూ కేంద్రంలోని ఎంఎ స్టేడియం వేదికగా జరిగిన జాతీయస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలు అత్యంత విజయవంతంగా కొనసాగాయి. బాలికల జట్టు ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం నిలబెట్టుకోగా, బాలుర జట్టు తృతీయ స్థానాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సీఈవో వెంకటేశులు, కార్యదర్శి నాగేంద్ర, అధ్యక్షులు హర్ష కుమార్ అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. జాతీయస్థాయిలో తన సత్తాను చాటుకోవడం గర్వకారణం అని వారు కొనియాడారు.



# ఎరువుల కొనుగోలు రశీదు తప్పనిసరిగా ఇవ్వాలి

**- వ్యవసాయ సంచాలకుల అధికారి కృష్ణయ్య**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని ప్రతి ఎరువులు అమ్మకాలు చేసే దుకాణదారులు రైతులకు కొనుగోలు చేసుకున్న ఎరువులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని వ్యవసాయ సంచాలకులు కృష్ణయ్య, వ్యవసాయ అధికారి ముస్తఫా తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని పలు ఎరువుల దుకాణములను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా సాయిరాం సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో విత్తనాల స్టాక్ వివరాలు సోర్స్ సర్టిఫికెట్లను పరిశీలించారు. దుకాణంలో నిల్వ ఉంచిన వరి విత్తనాల నుండి నమూనాలు సేకరించి పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపడం జరిగిందని వారు తెలిపారు. విత్తన డీలర్లు తప్పనిసరిగా సర్టిఫికెట్ కలిగిన అధికృత విత్తన సరఫరాదారుల నుండి కొనుగోలు చేయవలసినదిగా వారు ఆదేశించారు. రైతుల నుండి ఫిర్యాదులు అందితే కఠిన చర్యలతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని వారు హెచ్చరించారు. గత కొన్ని నెలల కిందట నాసిరకపు ఎరువులు అమ్ముతున్నారన్న విషయంపై వారు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఇక నిరంతరంగా రైతులకు మేలు కలిగే విధంగా ఎరువుల దుకాణాలు పై ఆకస్మిక తనిఖీలు తప్పవని తెలిపారు.

# మానవహక్కులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను

**- గొర్తి భారతీదేవి**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మానవహక్కులు వాటి విధులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని గొర్తి భారతీదేవి తెలిపారు. ఈ సందర్భంగా వారి స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో చేసిన సహాయ సహకారాలు సేవలను గుర్తించి సేవా దృక్పథంతో తనకు జోనల్ అధ్యక్షులుగా నియమించి నందుకు తాను సంతోషిస్తూ, భవిష్యత్తులో అన్ని విధాలుగా అందరికీ అందుబాటులో ఉంటూ మానవ హక్కులపై పోరాటాలు సలుపుతానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతను అప్పగించినందుకు తప్పక నా విధుల యందు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారని తెలిపారు. అనంతపురంలోని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో నాకు ఈ సర్టిఫికెట్ను ఇవ్వడం జరిగిందని తెలిపారు. పేదలకు వివిధ రకాలుగా సేవలు చేస్తూ, ఆసుపత్రిలో వ్యాధిగ్రస్తులకు అన్నదాన కార్యక్రమాలతో పాటు ఎన్నో సామాజిక సేవలు చేయడం జరిగిందని తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం తాను ఒంటరిగా నిలబడి చేసిన సేవలను గుర్తించడం నా అదృష్టంగా భావిస్తానని తెలిపారు. అంతర్జాతీయ మానవ హక్కుల సమితి వ్యవస్థాపకులు, అంతర్జాతీయ అధ్యక్షులు డాక్టర్ ముజాహిద్ నుండి రావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. తన భర్త గొర్తి సుధాకర్ నాయుడు కూడా తనకు అండగా ఉంటూ సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ సహాయ సహకారాలు అందించడం జరిగిందని తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ముజాహిద్ కు, షేక్ షరాఫ్ సోహెబ్ కు, డాక్టర్ ప్రశాంతికి, చింత రమణకు, నాకు సహాయ సహకారాలు అందించిన వారందరికీ వారు పేరుపేరునా అభినందన కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా మాజీ ప్రధాని

# అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి వేడుకలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ నాయకత్వంలో పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి సుపరి పాలన దివాస్ కార్యక్రమాన్ని ఘనం గా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి, మేదర శ్రీని వాసులు, బోయ లక్ష్మీనారాయణ, నాగరాజు యాదవ్, వెంకటాచలం, లక్ష్మీనరసి, లక్ష్మీ దేవమ్మ, బాలకృష్ణ, శంకర్, అశోక్, వడలు చంద్ర రెడ్డి, జెకె జగన్, నరసింహులు, విజయకుమార్ రెడ్డి, వెంకటేష్, గొల్ల కిష్టప్ప, ఆదినారాయణ, అరవిందు, కృష్ణ నాయక్, జయరాం నాయక్, రవికుమార్, కళ్యాణ్ జయరాం నాయక్, నాగేంద్రనాయక్ పాల్గొన్నారు.

# రామగిరి మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు.





**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండల వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్ మండలంలోని అన్ని చర్చిలకు కేకులను పంపిణీ చేయడం జరిగింది. మండలంలోని పేరూరు గ్రామంలో బిలీవర్స్ చర్చ్ మరియు యెహోవా చర్చ్ లలో మండల కన్వీనర్ సుధాకర్ మాజీ ఎంపీపీ పరందామయాదవ్ పాల్గొని క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. అలాగే మండల కేంద్రంలోని చర్చిలో భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పేపర్ శ్రీనివాసులు, పూజారి అక్కులప్ప వడ్డే సుబ్బు మనోహర్ తిమ్మరసు తదితరులు పాల్గొన్నారు. పేరూరు బిలీవర్స్ చర్చిలో ఆయకట్టు వైస్ ప్రెసిడెంట్ టైలర్ నరసింహులు, రాప్తాడు బీసీ సెల్ కార్యదర్శి చిత్తరంజన్ ,గ్రామ కమిటీ అధ్యక్షుడు సుబ్బు ,ప్రచార కార్యదర్శి నాగరాజు, కోశాధికారి శ్రీనివాస్, మైనారిటీ సంఘ అధ్యక్షుడు దాదు, మండల యూనిట్ ఇన్చార్జ్ సురేష్, యానిమేటర్స్ వెంకట్రాంరెడ్డి ,సుబ్రహ్మణ్యం ,ఎక్స్ సర్పంచ్ గంగాధర్, పెద్దాయప్ప, సీనియర్ నాయకులు ఎస్ ఇనాయతుల్ల, వెల్డింగ్ గంగన్న, గుడుసాల సిద్ధయ్య, సెంట్రింగ్ మురళి మిగతా టిడిపి నాయకులు అందరూ కలిసి పాల్గొనడం జరిగింది.

## స్వచ్ఛంద రక్తదానం

# సామాజిక బాధ్యతగా గుర్తించండి

**- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి పిలుపు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రక్తదానం సులువైనది, విలువైనది, మరువలేనిది. స్వచ్ఛంద రక్తదానం సామాజిక బాధ్యతగా గుర్తించండి, రక్తదాతలుగా సంసిద్ధులు కండి, రక్తదానం మనుషుల ప్రాణాలతో పాటు మానవతా విలువలను కాపాడుతుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రా రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) ధర్మవరం జోన్, ఆత్మీయ ట్రస్ట్, ధర్మవరం సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదానం ఆవశ్యకత గురించి ప్రజలందరికీ తెలియపరచే ఉద్దేశంతో ముద్రించిన కరపత్రాలను స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో స్థానిక నాయకులు, ఆత్మీయ ట్రస్ట్ సభ్యులతో కలసి బుధవారం రోజున యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం జోన్ యుటిఎఫ్ నాయకులు రామకృష్ణ నాయక్, ఆంజనేయులు, సకల చంద్రశేఖర్, సాయి గణేష్, గడ్డం రామ్మోహన్, హరిశంకర్, వెంకట కిషోర్ మరియు ఆత్మీయ ట్రస్ట్ సభ్యులు జశ్వంత్, ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ చార్జీల పెంపు పై

# వైయస్సార్ పార్టీ పోరుబాట కార్యక్రమం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో కరెంటు చార్జీలు బాధడుపై వైఎస్ఆర్సిపి పార్టీ పోరుబాట కార్యక్రమం ఈ 27వ తేదీ శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని కావున బెలుగుప్ప మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఉరవకొండలో జరుగు పోరు బాట కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ చిన్న మచ్చన్న తెలిపారు.

# పంట దిగుబడికి జీవామృతం చాలా అవసరం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** పంట మంచి దిగుబడి రావాలన్నా,పంటను రోగాల నుండి కాపాడుకోవాలనా ప్రతిపంటకుసాగుకు జీవామృతం చాలాఅవసరం అని ఆర్డిటి అధికారులు, వెంకటేష్, ఓబులేష్, పేర్కొన్నారు. మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామంలో ఆదివారం స్థానిక గ్రామసర్పంచ్ హసీనాబి అతావులతో కలిసి గ్రామంలో తయారవుతున్న జీవమృతం సెంటర్ ను పరిశీలించారు. ఏఎఫ్ఎకాలజీ ఆధ్వర్యంలో గతమూడు సంవత్సరాల క్రితం అపిలేపల్లి లో రైతు తిప్పేస్వామి పొలంలో మెట్ట రైతుల వ్యవసాయ జీవావరణ పరస్పరసహాయక సహకారసంఘని ఏర్పాటు చేశారు. ఈ సంఘం ప్రారంభం నుండి ఇప్పటివరకు పరస్పర సహకారంతో వ్యవసాయ, ప్రకృతివ్యవసాయ పద్ధతులు చేసుకోవడం జరుగుతున్నది. తిప్పేస్వామి తోటలోద్రవ జీవామృతం యూనిట్ ను ఏర్పాటు చేసుకొని పరస్పర సహకారంతో ద్రవ జీవామృతము తయారు చేయటనికి ఏఎఫ్ ఎకాలజి డైరెక్టర్ డాక్టర్ వైవి మల్లారెడ్డి తమకు మార్గ నిర్దేశం అని రెతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటిఎల్ వెంకటేశులు, టెక్నికల్ ఆర్గనైజర్ ఓబుళపతి, ఫీల్డ్ అసిస్టెంట్ మౌనిక పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీమజనపల్లి గ్రామంలో బుధవారం వాల్మీకి జయంతి వేడుకలను కన్నుల పండుగ నిర్వహించారు. గ్రామ ప్రధాన వీధుల గుండా బోనాలతో మహిళలు ర్యాలీగా స్థానిక వాల్మీకి విగ్రహం వరకు ర్యాలీగా వచ్చిన మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నాయకులు ధర్మతేజ హాజరై వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు మండలంలోని అనేకమంది వాల్మీకులు పాల్గొన్నారు.



# మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



కుందుర్పి, మేజర్ న్యూస్ : కుందుర్పి మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు బుధవారం కన్నుల పండుగ నిర్వహించారు. మండల కేంద్రంలోని బిలీవర్ చర్చ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ర్యాలీ నిర్వహించిన క్రిస్టియన్లు బుధవారం ప్రత్యేక ప్రార్థనలు జరిపి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుందుర్పి మలయనూరు అపిలేపల్లి, బగుంపుల గ్రామాలతో పాటు మండల వ్యాప్తంగా చర్చులను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి వేడుకలను నిర్వహించుకున్నారు.

# పంట సాగుకు నీరు విడుదల



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల చెరువు ఆయకట్టు కింద ఉన్న పొలాలో పంటలు సాగు చేసుకోవడానికి కాలువలకు నీటిని విడుదల చేసినట్లు చెరువు ఆయకట్టు చైర్మన్ బోయ సత్యనారాయణ తెలియజేశారు. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతి ఆదేశాల మేరకు రైతులకు అణువుగా కాలువలకు నీటిని విడుదల చేసినట్లు తెలిపారు మొదటగా చెరువు కట్ట తూముల వద్ద గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కాలువలకు నీరు విడిచినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా బోయ సత్యనారాయణ మాట్లాడుతూ చివరి అయికట్టు వరకు కూడా నీరు అందించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు.రైతులందరూ ఎటువంటి ఇబ్బంది లేకుండా పంటలు సాగు చేసుకోవచ్చని తెలియజేశారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాగుకు సరిపడినంత నీరు వస్తుందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ రాష్ట్ర డైరెక్టర్ యం.ఆదినారాయణ, టిడిపి సీనియర్ నాయకులు చాకలి వెంకటేష్, బోయ పెద్ద నాగముని, చెరువు ఆయకట్టు వైస్ ఛైర్మేన్ పత్రగొల్ల ఎర్రిస్వామి, ఆయకట్టు డైరెక్టర్లు గొల్ల రామన్న,మొండెం చిన్న ఎర్రిస్వామి,చౌడప్ప,మిట్టా పవన్, ముంతా వెంకటేష్, కాయల సురేష్ యాదవ్,కాయల రమణ యాదవ్, మాసుల ప్రకాష్, జడేజా, రాజబాబు,బోయ నాగరాజు, శంకర రాయల్ ,బెస్త పాపన్న,శెక్షా,శంకర,ఫక్రుద్దీన్, డీలర్లు శివ యాదవ్, రాయల్ సత్తి,వడ్డే సుంకన్న, వడ్డే అంజి,మొండిపోగుల ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం ఏర్పాటు




నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలోని ధనియానిచెరువు గ్రామం నందు బుధవారం ఉచిత గర్భ కోశ చికిత్సా శిబిరంను పశు వైద్యాధికారి బాలా నాయక్ ఏర్పాటు చేశారు. జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ వారి ఉచిత మందుల అందించారు. ధనియానిచెరువు లో 90శాతం కచ్చితత్వం తో పేయి దూడల పుట్టుకను ఉద్దేశించి లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయు పథకం ప్రాచుర్య నిమిత్తం, ఆ పథకానికి మంచి పశువుల ఎన్నికకు, రైతుల అవగాహన కొరకు, గ్రామంలో అన్ని పశు వులను పరీక్షించుట కొరకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరము ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పుట్టే పేయిదూడ చూడి నిలిస్తే 20% అధిక పాలనిచే శక్తి కలిగి ఉండడం అనునవి ప్రత్యేక లాభదాయ కమైన అంశమలని డి.ఎల్.డి.ఏ., అనంత పురం జిల్లా కార్యనిర్వహణాధికారి డాక్టర్ టి.వి. సుధాకర్ తెలిపారు. కార్యక్రమం నిర్వహిస్తున్న జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వహణ అధికారి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ మాట్లా డుతూ భవిష్యత్తులో ఈ లింగ నిర్ధారిత వీర్యము అత్యధిక ప్రాచుర్యం పొందు తుందని, గ్రామములో అత్యధిక పాడి కొరకు పేయిదూడలు మాత్రమే పొందే ఆధునిక సాంకేతిక విప్లవముగా ఈ పథకం మారగలదని ఆశాభావం వ్యక్తప రిచారు. పూర్తిగా ఎదకు రానివి లాంటి సుమారు 45 పశువులకు గర్భకోశ వ్యాధుల నిపుణుడు అయిన డాక్టర్ టి.వి. సుధాకర్ గర్భకోశ పరీక్షలు నిర్వహించా రు. నట్టల నివారణ మందులు 47 వాటికి తాపారు , సాధారణ కేసులు 21 చూసి వాటికి సూచనలు సలహాలు పాడి రైతులకు అందజే సినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యులు , వెటర్నరీ అసిస్టెంట్లు తదిత రులు పాల్గొన్నారు.

# ఇంటింటికి పక్కాగా పశుగణన కార్యక్రమం

## – పశువైద్యాధికారి రవి నాయక్



నల్లమాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం పశు గణన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదే శించడంతో ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు మండలంలోని రెడ్డిపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ రవి నాయక్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలోనూ ప్రతి ఇంటికి వెళ్లి పశు గణనకు సంబం దించిన వివరాలను సేకరించడం జరుగుతోంది. భారత ప్రభుత్వం నిర్దేశించిన యాప్ లో పూర్తి వివరాలు నమోదు చేస్తున్నామని, ఈ కార్యక్రమం గత నెల నవంబర్ 25 తేదీ నుంచి 2025ఫిబ్రవరి 28వ తేదీ వరకు నిర్వహించడం జరుగు తుందన్నారు. క్షేత్ర స్థాయిలో పశుగణన పకడ్బందీగా నిర్వహించాలని, అందుకోసం ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. పశువైద్యాధికారులను సూపర్వైజర్లు నియ మించడం జరిగిందని, అందులో భాగంగానే పశు వైద్యాధికారి క్షేత్రస్థాయిలో జరుగు తున్న పశుగణన సర్వే ని తనిఖీ చేసి పశుగణన అధికారు లకు సర్వేను పక్కాగా నిర్వహించాలి ఆదేశాలు ఇవ్వడ మైనది తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, సూపర్వైజర్లు, పశువు గణనకు సంబం ధించిన క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# జూదరుల అరెస్టు

## – 56,110 నగదు స్వాధీనం.. ఎస్సై గోపి



తనకల్లు, మేజర్ న్యూస్ : ఆంధ్ర కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన మండలంలోని మల్లి రెడ్డి పల్లి గ్రామ సమీపాన పక్కా సమాచారం మేంకు.. పేకాట స్థావరంపై తనకల్లు ఎస్సై గోపి పోలీస్ సిబ్బంది తేడాలు నిర్వహిం చారు. ఈ దాడులలో 12 మంది జూదరు లను అదుపు లోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.56,110 నగదు, 12 మోటార్ సైకిళ్ళు ,12 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసు కున్నట్లు ఎస్సై గోపి పేర్కొన్నారు. జూదరులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# సత్య సాయి జిల్లా ప్రైవేట్ పాఠశాలలు నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఆవరణలో బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా అధ్యక్షులు పలవల అనిల్ కుమార్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి ,కోశాధికారి జయచంద్ర నాయుడు, ఉమ్మడి జిల్లా సిఆర్ఓ కోటిరెడ్డి రవిచంద్రారెడ్డి, కదిరి డివిజన్ ప్రెసిడెంట్ సురేష్ కుమార్, కదిరి ఎంఈఓలు చెన్న కృష్ణ, ఓబుల రెడ్డి లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నే కార్యక్రమంలో పాల్గొన్న ప్రవేట్ పాఠశాల జిల్లా కమిటీ డివిజన్ కమిటీ సభ్యులకు కదిరి బ్లూ మూన్ విద్యాసంస్థల చైర్మన్ మంచి శివశంకర్ హిందూ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు, ప్రైవేట్ పాఠశాలల అధినేతలు పాల్గొన్నారు.

# ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : భారత రత్న అటల్ బిహారీ వాజ్పేయి జయంతిని శ్రీ సత్యసాయి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు సోకే రామాంజనేయులు అధ్యక్షతన ఘనంగా 100వ జయంతి సందర్భంగా వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కోసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కల్లగీత కార్మికుల కన్వీనర్ తలమర్ల హరికృష్ణ గౌడ్ మాట్లాడుతూ మృదుభాషీ, చతుర్భుజ రహదారులు నిర్మాణధాత భారతదేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయి గారిని ప్రతి కార్యకర్త ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళాలని తెలిపారు. వాజ్ పాయ్ జయంతి సందర్భంగా ఆ మహానీయుడికి బీజేపీ నాయకులు ఘనంగా నమస్సుమాంజలి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్, జిల్లా కోశాధికారి సురేంద్రబాబు, జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ బాలగంగాధర్, జిల్లా దళిత మోర్చా కార్యదర్శి గంగిశెట్టి, కార్యాలయ ఇన్చార్జ్ భాస్కర్ జి, పట్టణ ప్రధాన కార్యదర్శులు నారాయణ, కళ్యాణ్, సత్యమైయ్యా, లక్ష్మీనారాయణ నాయక్, నారాయణ స్వామి, శివశంకర్ రెడ్డి, మనోజ్ , తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీయార్ విగ్రహం ఏర్పాటుకు స్థలం పరిశీలన



పరిగి మేజర్ న్యూస్: స్థానిక నియోజకవర్గ పరిధిలో పరిగి మండలం కేంద్రంలో ఎన్టీయార్ నూతన విగ్రహం ఏర్పాటుకు కూటమి నాయకులు బుదవారం స్థలం పరిశీలన జరిపారు. టీడీపీ, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తల సమక్షంలో రాష్ట్రమంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు ఇంచార్జ్ మారుతి సూచనల ప్రకారం పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు నూతన విగ్రహ ఆవిష్కరణ కొరకు స్థల పరిశీలనకు నాంది పలికారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోవింద రెడ్డి, సూర్యనారాయణ, బీచగాని పల్లి బాలాజీ హనుమయ్య రాజగోపాల్ శిన తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐగా వీరాంజనేయులు బాధ్యతలు స్వీకరణ..



రొళ్ల మేజర్ న్యూస్:మండల కేంద్రమైన రొళ్ల ఎస్సై బదిలీపై వెళ్లడంతో నూతన ఎస్సైగా వీరాంజనేయులు బుధవారం రోజు బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా నూతన ఎస్సై వీరాంజనేయులు మాట్లాడుతూ..లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేకంగా నిగా ఉంచడం జరుగుతుందని , చోరీల నియంత్రణకు జూదం పేకాట తదితర నియంత్రణపై ఉక్కుపా దం మోపి గట్టి జాగ్రత్తలు చేపడతామని అంతేకాకుండా పోలీస్ స్టేషన్ లోని సిబ్బంది తనకు చేదోడు వాదోడుగా ఉండి నాకు సహకరించాలని ఆయన కోరారు.

# వైభవంగా అయ్యప్ప స్వామి ఆలయంలో మండల పూజ..



మడకశిర మేజర్ న్యూస్:మడకశిర పట్టణంలో గల స్వయం భువనేశ్వర అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప సేవా సమితి వారి ఆధ్వర్యంలో బుధవారం మండల పూజ కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులచే అయ్యప్పకు అభిషేకం ప్రత్యేక పూజ కార్యక్రమం పలు రకాల పుష్పాలంకరణతో అలంకరించి మండల పూజ వైభవంగా నిర్వహించారు అనంతరం అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మడకశిర నియోజకవర్గం ఏపీ డబ్ల్యూ జే అధ్యక్షులు ఉపాధ్యక్షులు..మడకశిర కాపు రామాంజనేయులు వార్త రిపోర్టర్,పవన్ కుమార్,6టీవీ రిపోర్టర్,మెలవాయి నాగరాజు,బిగ్,టీవీ రిపోర్టర్,సిపి, నరసింహమూర్తి,సివిఆర్ న్యూస్ రిపోర్టర్, క్యాంపురం హరీష్,టీవీ5 రిపోర్టర్,వీరితో పాటు ప్రముఖ న్యాయవాది రాధాకృష్ణ, తదితరులు అయ్యప్ప మండల పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కదిరిలో క్రిస్మస్ వేడుకలు..



కదిరి, మేజర్ న్యూస్: కదిరిలో క్రిస్మస్ వేడుకలను బుధవారం క్రిస్టియన్ సోదరులు భక్తిశ్రద్ధ లతో అత్యంత వైభవంగా జరుపు కోవడం జరిగింది. పట్టణం లోని సిఅండ్ఐజి చర్చితోపాటు పట్టణ వ్యాప్తంగా ఉన్న పలు ప్రార్థనా మందిరాలలో క్రిస్టియన్‌లు, సోదరీమణులు పాల్గొని ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రిస్మస్ వేడుకలు జరుపు కోవడం జరిగింది. ఏసుక్రీస్తు నేర్పిన విధేయత ప్రేమ శాంతం దయగల గుణాలు ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని, ప్రతి ఒక్క మానవుడు క్రమశిక్షణ, విధేయత చెప్పాలని, ఎదుటివారి పట్ల ప్రేమ గుణంతో మెలగాలని పాస్టర్లు సూచించారు. పర్వదినం సందర్భంగా పట్టణంలోని సి అండ్ ఐ జి చర్చి తో పాటు ప్రార్థన మందిరాలను విద్యుత్ కాంతులతో కొలువ తీర్చారు. ఈ సందర్భంగా అని చర్చలు యందు కేక్ కట్ చేసి క్రైస్తవ లు సంబరాలు జరుపుకోవడం జరిగింది.

# సభ్యత్వ నమోదును అధిష్టానం నిశితంగా పరిశీలిస్తోంది

**– పార్టీ ముఖ్య నాయకులతో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ – సభ్యత్వ నమోదుపై అర్బన్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం**
**– హాజరైన అబ్జర్వర్ లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ – మరికొన్ని రోజుల్లో సభ్యత్వ నమోదు ముగుస్తుందన్న ఎమ్మెల్యే**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సభ్యత్వాల నమోదు అంశాన్ని పార్టీ అధిష్టానం నిశితంగా పరిశీలిస్తోందని.. ఇందులో వెనుకబడ్డ నాయకులు సభ్యత్వ నమోదులో వేగవంతంగా ముందుకు సాగాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ నియోజకవర్గ కార్యాల యంలో క్లస్టర్ ఇన్ ఛార్జిలు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకలు లక్ష్మీనారాయణ కూడా పాల్గొన్నారు. ముందుగా సభ్యత్వ నమోదు వివరాలను ఆయన వెల్లడించారు. ఆ తర్వాత ఎందుకు కొన్ని ప్రాంతాల్లో సభ్యత్వాలు తక్కువ ఉన్నాయన్నది ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. సభ్యత్వాల నమోదులో ముందున్న నాయకుల్ని అభినందించారు. అలాగే ఇంకా పురోగతి సాధించాల్సిన వారి ప్రాంతాల్లో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మరికొన్ని రోజుల్లో ఈ ప్రక్రియ ముగుస్తుందని.. త్వరగా మీ లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. పార్టీ అధిష్టానం మనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యత పెట్టిందని.. అలాంటప్పుడు మనం మరింత కష్టపడి పని చేయాల్సింది పోయి కొందరు నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. పార్టీ అధిష్టానం అన్నీ పరిశీలిస్తోందని ఆయన సున్నితంగా హెచ్చరించారు. ఇప్పటి నుంచైనా అనుకున్న టార్గెట్ రీచ్ అయ్యే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, క్లస్టర్ ఇన్చార్జులు గోపాల్ గౌడ్, రాజారావు, వన్నూరప్ప, గుర్రం నాగభూషణం, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకట నారాయణ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సైఫుద్దీన్, పద్మశాలి ఫెడరేషన్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహ, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, జిల్లా పార్టీ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, తెలుగుదేశం పార్టీ నాయకులు రమేష్, తమ్మినేని వేణు, తాటిమధు, వడ్డేభవాని పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలను మరింత విస్తృతం చేయండి

**– జిల్లా ఎస్పీ పి.జగదీష్**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చేపట్టిన చర్యలను మరింత విస్తృతం చేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా రోడ్డు భద్రత ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ రహదారులపై వెళ్లే వాహనాల డ్రైవర్లకు అర్ధరాత్రి దాటాక ఫేష్ వాష్ అండ్ గో నిర్వహించి నిద్ర మత్తు వదిలేల చూడాలన్నారు. ప్రయాణీకులను అధికలోడ్ తో తరలించే ఆటోలపై చర్యలు చేపట్టాలన్నారు. మైనర్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ లపై చర్యలకు దృష్టి సారించాలన్నారు. గడచిన 24 గంటలలో హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 582 కేసులు నమోదు చేశారు. రూ. 1,65,685/- లు ఫైన్స్ వేశారు. బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 48 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 15 కేసులు నమోదు చేశారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు అర్ధరాత్రి వేళల్లో అనుమానాస్పందంగా సంచరిస్తున్న అపరిచితులు 106 మందిని తనిఖీలు చేశారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ జెసి

**– చర్చి అభివృద్ధికి 10 లక్షలు విరాళం**



**తాడిపత్రి మేజర్ న్యూస్:** క్రిస్మస్ పండుగ సందర్భంగా తాడిపత్రి పట్టణంలోని సుంకులం పాలెం లో సి.ఎస్. ఐ చర్చి నందు జరిగిన వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. చర్చిలలో జరిగిన వేడుకల్లో ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాల్లో పాల్గొని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ.. ప్రపంచంలో అత్యధికమంది ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ జరుపుకునే క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా సంతోషంగా చేసుకోవాలని కోరారు. ప్రజల సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లడమే తమ లక్ష్యం అన్నారు. అనంతరం చర్చి అభివృద్ధి కోసం రూ. 10లక్షల విరాళాన్ని చర్చి నిర్వహకులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలోబింగి ప్రభాకర్, కౌన్సిలర్ విజ్జి, పావురాల సీనయ్య, వారాధి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర 'సూర్య' క్యాలెండర్ ఆవిష్కరణ

**– బీసీల పత్రిక నేటి దినపత్రిక సూర్య**

నల్లమాడ, మేజర్ న్యూస్ : నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను నల్లమాడలో మండల విద్యాశాఖ కార్యాల యంలో మండల విద్యాశాఖ అధికారి కె. వేమనారాయణ, ఉపాధ్యాయ బృందం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ కె వేమనారాయణ మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్య బీసీల పత్రికని, వాస్తవాలను ప్రజలకు చేరువేయడంలో ముందుంటుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల పక్షాన నిలిచి, వారి అభ్యున్నతికి పాటు పడుతున్న పత్రిక అన్నారు. యాజ మాన్యం, పాత్రికేయు లకు, ప్రజలకు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేశా రు. అదేవిధంగా నేటి దినపత్రిక సూర్య మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో నల్లమాడ మండల సూర్య రిపోర్టర్ బసెట్టి గంగులప్ప, ప్రధానోపా ధ్యాయుడు ఆర్ చాంప్లా నాయక్, ఎన్.ఇ. రామాంజ నేయులు,పోతలయ్య, ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బంది శ్రీకాంత్, హరి, మెసెంజర్ నాగరాజు, ఉన్నారు.

## బుక్కపట్నం వాలీబాల్ టోర్నమెంట్ విజేత కత్తె రాజు టీం

**– బహుమతులు ప్రదానం చేసిన రామ్ లక్ష్మణ్, సామకోటి ఆది**



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం బాలుర హై స్కూల్ క్రీడా మైదానంలో జరిగినటు వంటి రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్లో సర్పంచ్ కత్తే నాగలక్ష్మి రాజు టీం విజయం సాధించింది ఈ టోర్నమెంట్లో దాదాపు 30 టీములు పాల్గొనగా ఫైనల్ కు కర్ణాటక పల్లి జట్టు మరియు బుక్కపట్నం సర్పంచ్ టీం పోటీ పడ్డాయి. ఈ పోటీలో సర్పంచ్ నాగలక్ష్మి రాజు టీ విజయం సాధించింది. వాలీబాల్ టోర్నమెంట్ క్రీడాకారులకు రెండు రోజుల భోజన సదుపాయాన్ని సర్పంచ్ నాగలక్ష్మి రాజు కల్పించడం జరిగినది. అదేవిధంగా మొదటి బహుమతిని బుక్కపట్నం సర్పంచ్ టీం రామ్ లక్ష్మణ్ సోదరులు పుట్టపర్తి చేతుల మీదుగా 30 వేల రూపాయలు, కప్పు అందుకోవడం జరిగింది .ద్వితీయ బహుమతి సామకోటి ఆది నారాయణ 20వేల రూపాయలు కప్పు కర్ణాటక నాగేపల్లి టీం అందుకోవడం జరిగింది. అలాగే పుట్టపర్తి టీం తృతీయ బహుమతి గా ఈడిగ మారుతి 10 వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ , బుక్కపట్నం సర్పంచ్ కత్తే నాగలక్ష్మి రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు పుట్టపర్తి రామ్ లక్ష్మణ్ సోదరులు, పుట్టపర్తి నియోజకవర్గ రైతు సంఘం ఉపాధ్యక్షుడు సామకోటి ఈశ్వర్, బుక్కపట్నం టౌన్ కన్వీనర్ జంగం వెంకట్రాముడు, ప్రిన్సిపల్ వెంకటేష్ నాయక్, టీచర్ రవిచంద్ర, ఆర్గనైజర్లు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండలో వైయస్సార్సీపి పోరుబాట పోస్టర్ల ఆవిష్కరణ..

గుడిబండ మేజర్ న్యూస్:మండల కేంద్రమైన గుడిబండ లో వైయస్సార్సీపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు గుడిబండ వైయస్సార్ సర్కిల్ వద్ద 27న జరిగే కరెంటు చార్జీల బాదుడు పై వైయస్సార్సీపి పోరుబాట పోస్టర్లను ఆవిష్కరించిన గుడిబండ మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అట్టహాసంగా క్రిస్మస్ వేడుకలు...

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ం జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. యుగకర్త ప్రేమ తత్వాన్ని మత పెద్దలు బోధించారు. అనంతపురం నగరం లోని ప్రధాన చర్చిలన్నీ క్రైస్తవులతో కిక్కిరిసాయి. ప్రత్యేక ప్రార్థ ల అనంతరం ఆయా చర్చిలలో పాస్టర్లు కేక్ లు కట్ చేశారు. ఏసు ప్రభు ప్రబోధించిన మార్గంలో ప్రయాణించి సమాజంలో శాంతి స్థాపనకు క్రైస్తవులు ముందుండి నడిపించాలని ఉద్బోధించారు.



## మున్సిపల్ పారిశుద్ధ్య

# కార్మిక సమస్యలు పరిష్కరించాలని 'కార్మిక రోదన'

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** దశలవారీగా ఉద్యమాల్లో భాగంగా బుధశారం నాలుగు డివిజన్ నందు కార్మిక రోదన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు వీరభద్ర స్వామి, సంఘం అధ్యక్షులు చిన్న కొండయ్య, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు సురేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సీఐటీయూ నాయకులు కె నరసయ్య, జగదీష్ లు పాల్గొని మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ కార్మిక సమస్యలు కొండలుగా పేరుకుపోతున్న సమస్య పరిష్కారానికి కమిషనర్ చొరవ చూపడం లేదని గత కమిషనర్ అమలు పరిచిన విధంగా అమలు పరచుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కార్మికుల హక్కుగా ఉన్న లీవులు వాడుకుంటే జీతాలు బిల్లు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఆప్కాస్ వర్కర్లకు వారసులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదు. పనికి అవసరమైనటువంటి పనిముట్లు సక్రమంగా ఇవ్వడం లేదు .డైలీ వేజెస్ కార్మికులకు పని యందు ప్రమాదం జరిగిన వైద్య సౌకర్యం కల్పించడం లేదు. అనారోగ్య పాలైన లీవులు ఇవ్వడం లేదు ఇలా అనేక సమస్యల పైన



రెండు రోజులుగా నల్ల బ్యాడ్జీల నిరసనలు చేయడం జరిగింది. అందుకు నిరసనలు పెంచుతూ బుధవారం, ఈ రోజు కార్మిక రోదన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అప్పటికి కమిషనర్ స్పందిచాక పోతే శుక్రవారం రోజు పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించబోతున్నామని నాయకులు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు ప్రేమ్ కుమార్, అరుణ, ఏషు, దాసు, పెద్ద పెంచలయ్య రామాంజనమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

# అక్రమ కేసుల వల్లే వెంకట రెడ్డి మృతి.. శవంతో ధర్నా

**- అక్రమ కేసులు ఎత్తివేసి... అసలు నిందితులను అరెస్టు చేయాలి**
**-విచారణ చేసి చర్యలు తీసుకుంటాం - డియస్పి**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** అన్యాయంగా తమ కుటుంబాలపై నమోదు చేసి అక్రమ కేసులు వల్లే వెంకటరెడ్డి మృతి చెందాడని ఆగ్రహించిన మృతుని కుటుంబ సభ్యులు ఆరోపించారు. గోరంట్ల- హిందూపురం రహదారిలోని చాంద్ ఫంక్షన్ హాల్ ఎదుట రోడ్డుపై శవాన్ని వుంచి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల మల్లాపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, డీలర్ శ్రీధర్ ఆత్మహత్య పాల్పడం జరిగింది. ఈ ఘటనకు ముందు తన వీడియోలో ఇద్దరు వ్యక్తులపై వాంగ్మూలం ఇచ్చి తన చావు కారణం వెంకట రెడ్డి, మొహమ్మద్ అని వీడియో విడుదల చేసి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందాడన్నారు. అయితే పోలీసులు కేసులో వారిని తప్పించి అన్యాయంగా అనవసరంగా తమ తండ్రి వెంకటరెడ్డి పై అక్రమ కేసు పెట్టారని దీనితో పోలీసులకు భయపడి ఇతర ప్రాంతాలలో తలదాచుకున్నాడన్నారు,పోలీసులు సరిగా విచారణ చేయకుండా వవహరిస్తున్నారని ఆరోపించారు, తమకు న్యాయం చేసి అసలు నిందుతులపై కేసు నమోదు చేసే వరకు ఇక్కడే వుంటామని తెలిపారు. విషయం తెలుసుకున్న పెనుకొండ డిఎస్పి వెంకటేశ్వర్లు ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు, సిఐలు మడకశిర సీఐ రాగిరి రాఘవయ్య, పుట్టపర్తి అర్బన్ సీఐ సునీత, పెనుకొండ సీఐ రాఘవన్ గోరంట్ల సిఐ బోయ శేఖర్ అక్కడకు చేరుకొని వారితో మాట్లాడం జరిగింది శ్రీధర్ ఆత్మహత్య కారణం అయినా భూ వివాదంలో ఉన్న వారిని వదిలిపెట్టి సంబంధం లేని వారిని పై కేసుపెట్టిన కారణంగానే గుండె పోటు తో మృతి చెందాడన్నారు. తమకు తమ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మృతి చెందిన డీలర్ శ్రీధర్ వాంగ్మూలంలో ఇచ్చిన మాదిరిగా వారిని అరెస్టు చేసి తమపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా దాదాపు గంటకు పైగా రోడ్డుపై శవంతో ధర్నా నిర్వహించారు ట్రాఫిక్ అంతరాయం



లేకుండా పోలీసులు వాహనాలను రోడ్డు మళ్లించారు. అనంతరం తమకు రాతపూర్వకంగా వినతిపత్రం అందిస్తే కేసు నమోదు చేస్తామని 12 రోజులు అవుతున్న మీరు ఎందుకు కేసు ఇవ్వలేదని బాధితులకు పోలీసులు ప్రశ్నించారు. ఈ విషయంపై డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మృతి చెందిన వ్యక్తి ఇచ్చిన వాంగ్మూలం మాదిరిగా కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని అయితే వెంకటరెడ్డి పై కూడా కేసు నమోదు చేయడం జరిగిందన్నారు మొదట భూమి వారిదేనని దాని మేరకే కేసు నమోదు చేశామని పోలీస్ స్టేషన్ కు వచ్చి వివరాలను ఇవ్వాల్సి ఉండగా పరారవ్వడం జరిగిందన్నారు. కర్ణాటక ప్రాంతంలోని నడింపల్లి లో మృతి చెందిన వెంకటరెడ్డి వాకింగ్ కు వెళుతూ కాలు జారి కింద పడటంతో మృతి చెందడం జరిగిందన్నారు, ఈ విషయంపై గౌరీ బిదునూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో కూడా కేసు నమోదు కావడంతో పాటు పోస్ట్మార్టం కూడా జరిగిందన్నారు,ఈ కేసు విషయంలో నిందితులను చట్టం మేరకు అరెస్టు చేస్తామని ఏ సమాచారం ఉన్న పోలీసులకు తెలియ జేయాల్సిన అవసరం ఉందన్నారు, అయితే మృతి చెందిన వెంకటరెడ్డి కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు, దీంతో శవాన్ని తొలగించి, ఆందోళన కార్యక్రమాన్ని విరమించారు. ఎస్ఐ సి.బాబు, పెనుకొండ ఎస్ రమేష్ బాబు తదితరులు ఉన్నారు.

# శ్రీ సద్గురు నారాయణార్యారూడ స్వాములవారి 51వ ఆరాధన, రథోత్సవం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని విరుపా పల్లి గ్రామంలో వెలసిన సద్గురు నారాయణార్యరూడ స్వామి వారి 51వ ఆరాధన, రథోత్సవ ఉత్సవాలు బుధవారం వైభవంగా నిర్వహించారు. స్వస్తిశ్రీ శాలివాహన శకం 1946 శ్రీ క్రోధి నామ సంవత్సర మార్గశిర బహుళ దశమి బుధవారం ఉదయం 9 గంటలకు రుద్రాభిషేకం, బిల్వార్చన, పూజలు నిర్వహించిన తర్వాత మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. పై పూజా కార్యక్రమంలు మార్తాడు మఠాధ్యక్షుడు శ్రీ జ్ఞానమూర్తి స్వామి నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటలకు గంగపూజ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు రథంకు ప్రత్యేకంగా పూలతో అలంకరించి ఉత్సవ విగ్రహం పెట్టి రథోత్సవం ను భక్తుల, గ్రామ ప్రజల నడుమ పురవీధుల గుండా ఉర్రాలు, మేళతాళాలతో, నంది కోలాటాలు, చెక్కభజనలు, భజనలతో ఘనంగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రికి భజన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. విరుపా పల్లి గ్రామస్తులే కాక కర్ణాటక రాష్ట్రం నుండి ఇతర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులతో గ్రామం కిటికిటలాడింది. ఈ కార్యక్రమాలన్నీ నారాయణ స్వామి మఠాధ్యక్షులు సూర్యనారాయణ



స్వామి, శ్రీ నారాయణ స్వామి భక్తులు, గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## రెవల్యూషనరీ స్టూడెంట్

# యూనియన్ మండల కమిటీ ఎన్నిక




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** విద్యారంగ సమస్యలతో పాటు విద్యార్థులకు చెల్లించాల్సిన పలు రకాల పెండింగ్ బకాయిలు ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి తెలిపారు. బుధవారం స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి ఆధ్వర్యంలో రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్ నూతన కమిటీ ఎంపిక జరిగింది. స్టూడెంట్ యూనియన్ జిల్లా కన్వీనర్ గా హిరణ్య, కో కన్వీనర్ గా చత్రపతి, మండల అధ్యక్షులుగా మల్లికార్జున ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. రేవులేషనరీ స్టూడెంట్ యూనియన్ ప్రతినిధులుగా తమకు అవకాశం కల్పించిన యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవికి వారు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో రాజీలేని పోరాటం చేస్తామని కొత్తగా ఎంపికైన రెవల్యూషన్ స్టూడెంట్ యూనియన్ జిల్లా కన్వీనర్ హిరణ్య, కో కన్వీనర్ చత్రపతి, మండల అధ్యక్షులు మల్లికార్జున తెలిపారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ.. ఒకరికి తీవ్ర గాయాలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హనిమ రెడ్డి పల్లి గ్రామ సమీపంలో బ్రహ్మయ్య గుడి దగ్గర లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనదారునికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం



బుధవారం ఉదయం కళ్యాణదుర్గం నుండి అనంతపురం కు ద్విచక్ర వాహనం పై వెళున్న బీహార్ రాష్ట్రానికి చెందిన సద్దాం హుస్సేన్ ను ఎదురుగా వస్తున్న లారీ డ్రైవర్ పులేంద్ర లారీని ఆ జాగ్రత్తగా, నిర్లక్ష్యంగా అతివేగంగా నడుపుతూ ఎదురు వస్తున్న ద్విచక్రవాన్ని ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలు అవడంతో అనంతపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగిందని పోలీసులు తెలిపారు. గాయపడిన వ్యక్తి తమ్ముడు ఇమామ్ హుస్సేన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివ తెలిపారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండల పరిధిలోని, కూడేరు,



కడదరకుంట, ఇప్పేరు, నాగిరెడ్డిపల్లి, అంతర గంగా, జల్లిపల్లి, గోటుకూరు, కలగళ్ల, నారాయణపురం, కరట్లపల్లి, కొర్రకోడు డ్యాం, లేప్రోసి సెంటర్ ఆయా గ్రామాలలో చర్చిలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చలలో క్రిస్టియన్ సోదరులు, పాస్టర్ సమస్యలో చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుప్రభువును ఆరాధిస్తూ, భక్తి శ్రద్ధతో పాటలు బైబిల్ వాక్యానాలతో క్రిస్టన్స్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిల యందు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

## విలువల కోసం పదవిని త్యజించిన నేత

# అటల్ బిహారీ వాజ పాయ్

### - ఎంపీపీ ఆదినారాయణ యాదవ్



ముదిగుబ్బ మేజర్ న్యూస్ : అధికారం కోసం అడ్డదారులు తొక్కుతున్న దేశ రాజకీయాలలో ఒక్క ఓటుతో అధికారం కోల్పోతామని తెలిసినా తాను నమ్మిన ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, కేంద్ర ప్రభుత్వాన్ని, పదవిని త్యజించిన నిస్వార్థ నాయకుడు భారతరత్న అటల్ బిహారీ వాజ్పాయ్ అని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, బిజెపి మండల అధ్యక్షుడు సోమల ప్రకాష్ పేర్కొన్నారు. స్థానిక బిజెపి కార్యాలయం లో అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ ఔన్నత్యం, దేశభద్రత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు వాజ్పేయి కట్టుబడి రాజకీయం, దేశపాలన చేశారన్నారు, 1996లో కేవలం 13 రోజులలో తమ ప్రభుత్వం కూలిపోతున్న తాను నమ్మిన సిద్ధాంతాల కోసం కట్టుబడి అధికారం కోల్పోయి ప్రజా అభిమానంతో తిరిగి అధికారం సాధించి ఐదు సంవత్సరముల పాటు ప్రభుత్వాన్ని కొనసాగించిన తొలి కాంగ్రెస్ తర ప్రధానిగా గుర్తింపు పొందారన్నారు, దేశ భద్రత పరిరక్షణ కోసం పోక్రాన్ లో అనుపరీక్షలు, కార్గిల్ యుద్ధంలో ఘనవిజయం సాధించారన్నారు, లాహోర్ బస్సు దౌత్యం నిర్వహించారన్నారు, సైన్స్ కు పెరుగుతున్న ప్రాధాన్యతను గుర్తించి గతంలోని జై జవాన్ జై కిసాన్ నినాదానికి తోడుగా జై విజ్ఞాన్ నినాదాన్ని చేశారన్నారు, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులుగా విలువలు కలిగిన రాజకీయం చేశారన్నారు, దేశ సమగ్ర అభివృద్ధి కోసం స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టు చేపట్టారన్నారు, తన నిబద్ధత నిజాయితీ కారణంగా వైర్ పక్షాలు సైతం అతనిని ఉత్తమ పార్లమెంటేరియన్ గా గౌరవించారన్నారు, ఏ బి వాజ్పాయ్ భవిష్యత్ తరాలకు మార్గదర్శి అన్నారు, స్థానిక బస్సుల తర్వాత మండల బిజెపి అధ్యక్షులు సోమల ప్రకాష్ ఆధ్వర్యంలో వాజ్పాయ్ చిత్రపటాన్ని ఆవిష్కరించి ఘనంగా శతజయంతి వేడుకలను నిర్వహించారు అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమాలలో ఓబిరెడ్డి, గంగాధర్ రెడ్డి, సర్పంచ్ నాగభూషణ, బిజెపి సీనియర్ నాయకులు రామకృష్ణ, ఫణీంద్ర గౌడ్, వెంకటేష్, తుమ్మల సూరి, రమేష్, గణపతి, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ చార్జీలు పెంచమన్నారుగా

# ఇదేం బాదుడు బాబు..

### - 6 నెలల పాలనలో హామీలు ఒక్కటీ అమలు చేయలేదు

### - ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే 27న వైసీపీ ర్యాలీ - నగర మేయర్ మహమ్మద్ వసీం




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు పెంచము పెంచము అంటూ పదేపదే చెప్పి ఇప్పుడేమో బాదుతున్నారని నగర మేయర్ మహమ్మద్ వసీం ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య,మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ తో కలసి బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ 6 నెలల కూటమి పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు.ఎన్నికల ముందు విద్యుత్ చార్జీల పెంచము, పెంచము, పెంచము అని చెప్పిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే రూ.15 వేల కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపారని ఆరోపించారు.పేద మధ్య తరగతి వర్గాలకు పెంచిన విద్యుత్ చార్జీలు పెనుభారంగా మారాయన్నారు.అంతేకాకుండా సూపర్ సిక్స్ హామీలు పట్టించుకోలేదన్నారు.గతంలో ప్రతిపక్ష నేత హోదాలో చేపట్టిన సుదీర్ఘ పాదయాత్ర లో మా నాయకులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల కష్టాలు చూసి చలించి ఇచ్చిన ప్రతి హామీలను అధికారంలోకి వచ్చిన నాటి నుండే అమలు చేశారని,సంక్షేమ క్యాలెండర్ పెట్టి నేరుగా ప్రజల ఖాతాలలో నగదు జమచేశారన్నారు.కూటమి నేతలు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు చూసిజగన్ కంటే ఎక్కువ ఇస్తారని ఓట్లు వేశారని నేడు ప్రజలంతా సూపర్ సిక్స్ అమలు కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. కూటమి నేతలు హామీలను ఆమలు చేయాలని ప్రశ్నిస్తే దాడులు దౌర్జన్యాలు కక్ష సాధింపులు చేస్తున్నారని విమర్శించారు. మొన్నటి కడప నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో కడప ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు అంతా చూశారన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపితే అక్రమ కేసులు పెడుతున్నారని కేసులకు ఎవరూ బయపడరని,మొన్నటి వైసీపీ రైతు ర్యాలీ విజయవంతం చేసిన తీరే ఇందుకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతి, పోలవరం పేరిట మభ్యపెడుతున్నారని,సంక్షేమ పథకాలు అమలు చేయలేదని ప్రజలంతా గమనిస్తున్నారని పేర్కొన్నారు. తమ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల పక్షాన విద్యుత్ చార్జీల పెంపుపై 27న అన్ని నియోజకవర్గాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారని అందులో భాగంగా అనంతపురం నగరంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పాతూరు బ్రహ్మంగారి గుడి నుండి పవర్ ఆఫీస్ వరకు జరుగు ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.డిప్యూటీ మేయర్ వాసంతి సాహత్య మాట్లాడుతూ ఆరు నెలల కూటమి పాలనలో రాక్షస పాలన,మోసపు పాలన కొనసాగుతోందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు కు మొదటి నుండి మ్యానిఫెస్టో అంటే గౌరవం లేదని టిస్యూ పేపర్ లా మ్యానిఫెస్టోను వాడుకున్నారన్నారు.ప్రతిపక్షం లో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు వద్దని చెప్పి నేడు ఆమలు చేస్తున్నారని విమర్శించారు. తమ అధినేత వైఎస్ జగన్ ఎప్పుడు ప్రజల పక్షమే ఉంటారని అందులో భాగంగానే విద్యుత్ భారం ప్రజలపై తగ్గించేందుకు ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చారన్నారు. సైఫుల్లా బేగ్ మాట్లాడుతూ నమ్మించి మోసం చేయడం చంద్రబాబు నైజమని 6 నెలల పాలనలో ఒక్క హామీని అమలు చేయకపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. హామీలపై ప్రశ్నిస్తే ఆర్థిక పరిస్థితి బాగాలేదు అంటున్నారని, 40 ఏళ్ళ రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడుకు హామీలు ఇచ్చినప్పుడు తెలియదా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అని ప్రశ్నించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కమిటీలతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.ప్రజలు గత పాలనకు ప్రస్తుత పాలనకు తేడా గమనించాలని ఆయన సూచించారు.సమావేశంలో కార్పొరేటర్లు నరసింహులు, సోనీ రమణ , ఇసాక్ , రహంతుల్లా, శ్రీనివాసులు, రాజేశ్వరి,నాయకులు చింతకుంట మధు, కిషోర్, హబీబుల్లా, రవి, దాదా,ఖలందర్ , గఫుర్ , షేక్ష వలీ , రియాజ్, ఏ1 రఫీ, హుస్సేన్ పీరా, అన్సార్, ఖాదర్, జావీద్, శోబా, భారతి పాల్గొన్నారు.



## బలిజ సంఘం నూతన క్యాలెండర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మేజర్ న్యూస్ :పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపం నందు బలిజ సంఘం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజర య్యారు. కదిరి బలిజ సంఘం వారి 2025 నూతన క్యాలెం డర్లను ఆవిష్కరిం చారు. బలిజ సంఘం నాయకులు,బలిజ సంఘం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు కార్యక్రమంలో జనసేన నాయకులు, విద్యా సంస్థలు చైర్మన్ మంచి శివశంకర్, జనసేన ఇంచార్జ్ భైరప్రసా ద్, మాజీ కౌన్సిలర్ పుల్లయ్య, చంద్రశేఖర్, బలిజ సంఘ నాయకులు పాల్గొ న్నారు.

## యుటిఎఫ్ రాష్ట్ర స్వర్ణోత్సవ మహా సభల ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ




కదిరి, మేజర్ న్యూస్: జనవరి 5, 6, 7,8 తేదీలలో కాకినాడలో నిర్వహించే యుటిఎఫ్ రాష్ట్ర స్వర్ణోత్సవ మహా సభల ఆహ్వాన పత్రికలను బుధ వారం కదిరి పట్టణం లోని స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో జిల్లా కోశాధికా రిడి .శ్రీనివాసులు స్థానిక నాయకులతో కలసి ఆవిష్కరించారు. మాట్లాడుతూ యుటిఎఫ్ ఆవిర్భ వించి 50 వసంతాలు పూర్తి చేసుకుని స్వర్ణో త్సవాలు జరుపు కోవడం చాలా సంతో షదాయకం అని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక సదుపాయాలు సాధించడంలో కానీ, వారికి మెరుగైన వేతన ఫలాలు అందించేం దుకు పోరాటం చేయ డంలోనూ సంఘం అని తెలిపారు. అవినీతికి వ్యతిరేకం గా రాజీలేని పోరాటం చేసిన సంఘం అని, ప్రజా వ్యతిరేక నిర్ణ యాల పట్ల కూడా స్పందించే సామాజిక దృక్పథం కలిగిన సంఘం అని అన్నారు. ఈ ఆవిష్కరణ కార్య క్రమంలో కదిరి మండల విద్యాశాఖ అధికారి చెన్న కృష్ణ మాట్లాడుతూ సంఘం సామాజిక స్పృహలో భాగంగాఅనేక కార్య క్రమాలలో ముందుం టుందన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి వై.వి . సుబ్బారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యు లు మల్లికార్జున, ఆజం భాష, జిల్లా సి.పి.ఎస్ కమిటీ కన్వీనర్ సునీల్ కుమార్, కదిరి జోన్ నాయకులు భార్గవ్, రవివర్ధన్ రెడ్డి ,రమణా నాయక్, ఖాజా మొహద్దీన్ , జయ శంకర, రమేష్, హనీఫ్ ఖాన్, రాం ప్రసాద్ నాయక్, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి ప్రేమను చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి జీసస్

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ప్రపంచానికి ప్రేమను, సేవలను చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి, జీసస్ అని అందుకే అతను దేవుడు అయ్యాడ య్యాడ ని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సోమకోటి ఆదినారాయణ పేర్కొన్నారు. ఆయన బుధవారం పుట్టపర్తి మండల పరిధిలోని మామిళ్ళకుంట క్రాస్ లోని మటనాత ప్రార్థన మందిరంలో ఫాదర్ సురేష్ డేవిడ్ ఆధ్వర్యంలో జరిగిన జీసస్ జన్మదిన సందర్భంగా ఆయన కేకును కోసి పిల్లలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ ఈ ప్రపంచానికి ప్రేమను చాటిచెప్పిన జీసస్ బాటలో అందరూ నడవాలని అదేవిధంగా నారా చంద్రబాబు నాయుడు ,యువ నాయకుడు లోకేష్ ,పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆ ఏసుప్రభు ఆశీస్సులతో నిండు నూరేళ్ల ఆరోగ్యంగా ఆయుష్షుతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్నంతకాలం అభివృద్ధితోపాటు రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ సురేష్ డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.



# వద్దుపల్లి వద్ద రోడ్డు ప్రమాదం పలువురికి గాయాలు

## – ఆటోను ఢీకొన్న ద్విచక్ర వాహనం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలోని ఆత్మకూరు మండలం వద్దుపల్లి సమీపంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో ఆటోను వెనుక వైపు నుంచి ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో పలువురికి గాయాలైన సంఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి అనంతపురం నుంచి వద్దుపల్లి వైపు వెళ్తున్న ఆటోను వెనుక నుంచి ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మహబూబ్, షేక్షావలి, వెంకటేశ్వరి, యాదమ్మ, నాగరత్నమ్మ, సాలమ్మ తదితరులు గాయపడ్డారు. గాయపడిన వారిని 1033 నేషనల్ హైవే అథారిటీ అంబులెన్స్ ద్వారా అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం

## – ఆటోను, ద్విచక్ర వాహనాన్ని డీకొన్న కర్ణాటక ఆర్టీసి బస్సు.






మడకశిర, మేజర్ న్యూస్ :స్థానిక పట్టణంలోని మారుతి నగర్ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం ఎదుట బుధవారం కె ఎస్ ఆర్ టి సి . బస్సు అదుపుతప్పి ఆటోను మరియు ద్విచక్ర వాహనం ఢీకొనింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం పై వెళ్తున్న కూడనహల్లి గ్రామానికి చెందిన నారాయణప్ప ను బస్సు డీ కొనడంతో నారాయణప్ప కు తలకు తీవ్ర గాయలయ్యాయి.అనంతరం గాయపడ్డ నారాయణప్పను స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.గాయాలు తీవ్రంగా ఉండడంతో నారాయణప్ప ను మెరుగైన చికిత్స కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి కి డాక్టర్లు తరలించారు... కర్ణాటక బస్సు డ్రైవర్ కు మూర్ఛవ్యాధి రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు తెలిపారు.

# విద్యుత్ షాక్ తో టిడిపి కార్యకర్త మృతి



గాండ్లపెంట, మేజర్ న్యూస్ :మండలంలోని గొడ్డు వెలగల పంచాయతీ నీరుకుంట్లపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త, రైతు శంకర్ శంకర్ బుధవారం ఉదయం బోరు బావి వద్ద విద్యుత్ షాక్ గురై మృతి చెందినట్లు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపారు. బుధవారం ఉదయం రైతు పొలం వద్ద స్టార్టర్ నందు ఫీజ్ వేస్తుండగా విద్యుత్ షాక్ కొట్టడంతో అక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# నగరంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట న్యాయవాదుల నిరసన

## తమిళనాడు కు చెందిన న్యాయవాదులు ఆందోళన

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, : నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తమిళనాడుకు చెందిన న్యాయవాదుల బృందం బుధవారం ఉదయం తమ నిరసనను వ్యక్తం చేశారు. పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత, మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అవమానపరిచినందుకు ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరుతూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయి మేధావిని అమిత్ షా అవమానపరచడం చాలా బాధ కలిగించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా బిఆర్ అంబేద్కర్ కు పూలమాలలతో నివాళులు అర్పించారు. అంబేద్కర్ గొప్ప మహనీయుడని కొనియాడుతూ తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తమిళనాడుకు చెందిన న్యాయవాదులు పుష్పరాజు, హిట్లర్, మగ్గి, ప్రకాష్, చంద్రు, చిన్న తదితరులు పాల్గొన్నారు.



# చండీగఢ్ విద్యుత్ కార్మికుల సమరశీల పోరాటానికి సిఐటియు సంఘీభావం




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: విద్యుత్ ప్రైవేటీకరణ పై చండీగఢ్ విద్యుత్ ఉద్యోగుల సమస్యల పోరాటానికి సంఘీభావంగా బుధవారం అనంతపురం నగరంలో టవర్ క్లాక్ వద్ద గాంధీ విగ్రహం ముందు సిఐటియు కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి ఏర్పడిన మోడీ ప్రభుత్వం గతంలో కన్నా మరింత దూకుడుగా ప్రజా వ్యతిరేక,వినాశకర విధానాలను అవలంబిస్తున్నదన్నారు. విద్యుత్ రంగంపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడి ప్రత్యక్షంగా ప్రజలు బలిపూసలవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. చండీగఢ్, ఉత్తరప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల లో డిస్కంలను ప్రైవేటీకరించే ప్రయత్నాలు మొదలయ్యాయ న్నారు. అన్ని రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్లు నెలకొల్పడం ద్వారా ప్రైవేటీకరించే ప్రయత్నాలు ఊపందుకున్నాయన్నారు. పవర్ గ్రిడ్ సబ్‌స్టేషన్లను గంపగుత్తగా ఔట్‌సోర్స్ చెయ్యమని ఆదేశాలు జారీ అయ్యాయని గుర్తు చేశారు. చండీగఢ్ విద్యుత్ కార్మికులు,ఉత్తరప్రదేశ్ విద్యుత్ రంగ కార్మికులు ఈ పోరాటంలో అగ్రభాగాన ఉన్నారు. 'దేశవ్యాప్తంగా సి ఐ టి యు పోరాటాలను బలపరుస్తున్నదన్నారు. దేశవ్యాప్త సంఘీభావం ప్రకటిస్తూ ప్రత్యక్షంగా పాల్గొంటుందన్నారు. చండీగఢ్ విద్యుత్ రంగం 2019-20, 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో వరుసగా రూ. 365, రూ.225, రూ.261 కోట్ల రూపాయల లాభాలు సంపాదించిన ప్రభుత్వ రంగ సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. విద్యుత్ లైన్ సరఫరా నష్టాలు జాతీయ స్థాయిలో 15 శాతంపై మాటే కానీ చండీగఢ్ విద్యుత్ రంగం ఈ నష్టాన్ని 10 శాతం లోపుగా ఉండేలా సాధించిందన్నారు.ప్రభుత్వ రంగంలో ఉన్న విద్యుత్ సంస్థని కార్పొరేషన్ స్థాయికి కుదించేందుకు చేసిన ప్రయత్నాలను కార్మికవర్గం కొన్ని దశాబ్దాలుగా నిలువరించిందని తెలిపారు. అన్ని విధాలా అత్యుత్తమ సామర్థ్యం కలిగిన చండీగఢ్ విద్యుత్ సంస్థను కారు చౌకగా రూ.174.63 కోట్లకు వేలం పాట పెట్టారన్నారు. సంస్థ భూములను, ఆస్తులను నెలకు ఒక్క రూపాయి అద్దెగా చెల్లించి వాడుకోవడానికి అనుమతి ఇస్తున్నారు. స్థిరాస్తుల రిజిష్టరులో నమోదయి లేవన్న కుంటిసాకుతో ఇతర ఆస్తుల విలువను ఒక్క రూపాయిగా లెక్కకట్టారు.అందుకే కంప్ట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్ (కాగ్) ద్వారా సంస్థ స్థిర, చరాస్తుల విలువను మదింపు చెయ్యాలని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, నేషనల్ కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ అండ్ ఇంజనీర్స్ సంఘాలు సంయుక్తంగా డిమాండ్ చేస్తున్నాయని గుర్తు చేశారు. రైతులు, పౌరులు, కార్మికులకు మద్దతుగా నిలబడుతున్నారు. కుటుంబాలు, పిల్లల సహా ఆందోళన పథంలో ఉన్న విద్యుత్ రంగ కార్మికులకు బాసటగా వచ్చి నిలుస్తున్నాయన్నారు. పాలకవర్గాలు కార్పొరేట్ విధానాలు కాకుండా ప్రజా అనుకూల విధానాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం నాగమణి, నగర అధ్యక్ష కార్యదర్శులు ముత్తుజా, వెంకట్ నారాయణ, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి మధు సిఐటియు నాయకులు మన్నిలరామాంజనేయులు, లతీఫ్, బండారి ఎర్రి స్వామి, బి హెచ్ రాయుడు, ఆజం భాష ,నాగరాజు, రామాంజనేయులు, శివ ,చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని హాటల్ బిహారి వాజిపేయి జయంతి వేడుకలు



మడకశిర, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు భారతరత్న గ్రహిత అయినా మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజిపేయి జన్మదిన వేడుకలను కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణంలోని పట్టణంలోని సుకన్న ఆస్పత్రి ఆవరణంలో బుధవారం కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంఛార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వాజీపేయి చిత్రపటానికి వారు పూలమాల లేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, అటల్ బిహారి వాజ్పేయి భారతియ జనతా పార్టీ తొలి అధ్యక్షుడిగా, పార్టీని అంచలంచెలుగా బలోపేతం చేస్తూ అధికారం చేపట్టారన్నారు. అదేవిధంగా భారత దేశానికి మొదటి ప్రధానమంత్రిగా అటల్ బిహారీ వాజ్పేయి దేశానికి అనేక సేవలందించారన్నారు. దేశంలో అనేకమైన ఆర్థిక సంస్కరణలు, విప్లవాత్మక మైన మార్పులు తెచ్చిన ఏకైక వ్యక్తి వాచ్పెయి అన్నారు. దేశంలో రవాణా రంగంలో విప్లవ మాత్వక మార్పులో భాగంగా జాతీయ రహదారుల నిర్మాణంలో ఆయన దూరదృష్టితో సర్వతోముఖాభివృద్ధి గా దేశం అభివృద్ధి చెం దిందని వారు కొనియాడారు.ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రంగేగౌడ్, కిసాన్ మో ర్చా అసెంబ్లీ ఇన్చార్జ్ డాక్టర్ కె ఆర్ వి గుప్తా, జిల్లా కార్యవర్గ సభ్యులు సిఎల్ ఎంకప్ప, కిసాన్ మోర్చా మార్కెట్ యాడ్ కన్వీనర్ సుబ్బరాయుడు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు నారాయణప్ప, పట్టణ ఉపాధ్యక్షులు భాను దాస్, ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు మఠం లక్ష్మీనారాయణ, నరసింహప్ప, నారాయణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే వెంకటేశులును సత్కరించిన మేదర, మైనార్టీ సంఘ నేతలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా కుంచపు వెంకటేశులు ఇటీవల ఎన్నికైన సందర్భంగా బుధవారం ఆ సంఘం కార్యాలయంలో మేదర సంఘం, మైనార్టీ, ప్రజా సంఘాల నాయకులు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కుంచపు వెంకటేశులుకు పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో సత్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. వడ్డెర్ల కోసం అహర్నిశలు కృషి చేస్తూ, అందర్నీ కలుపుకొని, సేవాభావంతో ఆపదలో ఆదుకునే వ్యక్తి అని తెలిపారు. వడ్డెర్ల సమస్యలపై కృషి చేయాలని తెలిపారు. అలాగే వడ్డెరలకు కార్పొరేషన్ల ద్వారా వచ్చే నిధులను వడ్డెర్లకు అందేలా కృషి చేయాలని, కష్టపడి పని చేస్తున్న వడ్డెరలను పార్టీ గుర్తించి నామినేట్ పదవులను ఇవ్వాలని వారు కోరారు. కార్యక్రమంలో మేదర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్ర, జిల్లా సెక్రెటరీ తమ్మినేని శ్రీవర్ధన్, టౌన్ ప్రెసిడెంట్ మల్లికార్జున, తమ్మినేని రఘు, నాయకులు పురుషోత్తం, మంచాల చంద్ర, ఎల్లప్ప, దస్తగిరి, గోవర్ధన్ గౌడ్, మహేంద్ర, రాంబాబు, ఐఎంఎం రాష్ట్ర అధ్యక్షులు మహబూబ్ బాషా, మైనార్టీ, ప్రజా సంఘాల నాయకులు నిజాం, జాకీర్, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

# మనుస్మృతి ప్రతుల దహనం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : బహుజనుల అవమానాలకు కారణమైన మనుధర్మ శాస్త్రాన్ని దహనం చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1927 డిసెంబర్ 25 తన బ్రాహ్మణ మిత్రుడి ద్వారా మను ధర్మ శాస్త్ర శ్లోకాలు పటిస్తూ మంటల్లో దహనం చేశారు. అందుకు కొనసాగింపుగా బుధవారం నగరంలోని జిల్లా పరిషత్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమం లో సమతా సైనిక్ దళ్, మాల మహానాడు, బహుజన యువసేన, ఉరుములు కళాకారుల సంఘం, ఎస్సీ ,ఎస్టీ ,బీసీ సంఘం, జై భీమ్ రావు భారత్ పార్టీ, విజయనగర లా కాలేజీ తమిళనాడు విద్యార్థులు సుగామంచి శ్రీనివాసులు ,చంద్రచర్ల హరి, చియ్యేడు రాము, కొడవండ్ల నరేష్, జోల్లు ఓబుళరాజు ,చందు, శరన్, ఇండ్ల రమేష్ , ఆశాది హరి కుమార్, జిరాక్స్ జయరాం పెయింటర్ రామకృష్ణ, పాల్గొన్నారు.



# మూలప్పగారిపల్లి లో జోరుగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు



నల్లమాడ, మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజక వర్గ శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాలతో మండలం లోని మసకవంకపల్లి పంచాయతీ మూలప్ప గారిపల్లి లో బుధవారం తెలుగు దేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం తీసుకుంటే ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేవలం 100 రూపా యల సభ్యత్వం చెల్లిస్తే ఏదైనా జరగ రాని సంఘటన జరిగితే, ఆ కుటుంబా నికి ప్రమాద బీమా 5 లక్షలు, మట్టి ఖర్చు లకు 15,000 రూపాయలు కేవలం తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకి ఈ భీమా వర్తిస్తుంద న్నారు. తెలుగుదేశం నాయకులు, కార్య కర్తలు ఈ విషయం ప్రతి ఒక్కరికి తెలియ జేసి తెలుగుదేశం సభ్యులుగా చేర్పించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, మాజీ సర్పంచ్ బసెట్టి నాగభూషణం, కె భయారెడ్డి , వలం కిష్టప్ప, వార్డ్ మెంబర్ నరేంద్ర, శ్రీనివాసులు, గంగప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ హరీష్ కుమార్, అనిమేటర్ విశ్వనాథ్,చిన్న నాగభూషణ, నాగప్ప కృష్ణమూర్తి ,చంద్రశేఖర్, బయన్న , తిరు పతయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# చర్చిల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



రాయదుర్గం, మేజర్ న్యూస్: మానవాళి రక్షకుడు, దావీదు పట్టణంలో ప్రజల రక్షణ కోసం జన్మించిన క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికి జ్ఞానమార్గాలని, ప్రేమ క్షమాగుణంతోనే విజయతీరాలు చేరుకోవచ్చని ఆయా చర్చిల పాస్టర్లు ఉద్బోధించారు . పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీలో ఉన్న. కింగ్ ఆఫ్ షాలెం , రాజీవ్ గాంధీ కాలనీలోనే ఉన్న జీసస్ కాలింగ్ మినిస్ట్రీస్ చర్చి , నేసేపేటలో ఉన్న ఎఫ్రతాచార్జి , చర్చి ఏరియాలోఉన్న బాప్టిస్ట్(ఘంటా )చర్చి , క్రిస్టియన్ బ్రదరన్ అసెంబ్లీ , గిల్గాల్ , బీటీపీ రోడ్డు లోని సెయింట్ మేరీ చర్చి , మిరాకిల్ చర్చి ,ఎన్టీఆర్ కాలనీలోని హొసన్నా తదితర చర్చిలలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రిస్మస్ సందర్భంగా పట్టణంతో పాటు రాయదుర్గం, గుమ్మగట్ట , డీ.హీరేహాళ్ , బొమ్మనహాళ్ , కణేకల్లు మండలాల్లోని అన్ని గ్రామాల్లో మంగళవారం రాత్రి క్రైస్తవ సోదరులు జాగరణ చేపట్టి , క్రీస్తు ఆరాధనలు , వీధి ప్రార్ధనలో చేశారు . బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఆయా ప్రార్థన మందిరాల్లో ప్రార్థనలు చేశారు. అనంతరం పాస్టర్లు క్రీస్తు బోధనలను వినిపించారు. క్రీస్తు మానవ రూపంలో భూలోకానికి అడుగుపెట్టిన రోజును క్రిస్మస్ పండుగగా వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా పేర్కొన్నారు . నిజమైన దేవుడు ఒక్కడే అని తెలియజేయడానికి , పాపముల నుండి మనుషులను రక్షించ డానికి , ఏసుక్రీస్తు శరీరధారిగా ఈ లోకంలో అడుగు పెట్టాడని, ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధనాలను ఆదర్శంగా తీసుకొని , ఆయన చూపిన మార్గంలో నడిచి , శాంతియుత జీవనం గడపాలని బోధించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు . పండుగ వేడుకల్లో భాగంగా కొంతమంది చిన్నారులు ఆలపించిన క్రీస్తు పాటలు పలువురిని భక్తి పారవశ్యంలో ముంచేత్తాయి. అలాగే ప్రేమ విందు ఏర్పాటు చేసి పండుగ చేసుకున్నారు. సాయంత్రం వరకు క్రిస్మస్ తాతయ్య వేషధారణ, చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## సైనిక ప్యాకర్స్ అండ్ మూవర్స్ ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : సైనిక ప్యాకర్స్ అండ్ మూవర్స్ ఆధ్వర్యంలో ప్రీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి ముందు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాస్టర్ మోసెస్ పాల్ పాల్గొని క్రీస్తు నామం ని జపించి ప్రార్థన గావించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమానికి సహకరించిన సైనిక ప్యాకర్స్ అండ్ మూవర్స్ అండ్ మూవర్స్ అధినేత ఎం .సురేష్ ని ప్రత్యేకంగా అభినందించి, ఆయనకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన వ్యాపార అభివృద్ధి మరింత ఉన్నత శిఖరాల చేరుకోవాలని అలాగే ఆయన కుటుంబ సభ్యులు తన సంస్థలో పనిచేసే ఉద్యోగస్తుల కుటుంబాలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో సాయి ట్రస్ట్ రాఘవేంద్ర, నాయక్ ,సైనిక ప్యాకర్స్ అండ్ మూవర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



## సరస్వతీ విద్యా మందిరాల విద్యాభివృద్ధి సన్మార్గానికి తొలిమెట్టు : సీఐ



హిందూపురం మేజర్ న్యూస్:– సాధారణంగా అన్ని పాఠశాలల విద్యాభివృద్ధి కన్నా సరస్వతీ విద్యా మందిరాల విద్యాభివృద్ధికి ఎంతో ప్రాముఖ్యత ఉందని ప్రధానంగా ప్రతి విద్యార్థి మంచి క్రమశిక్షణతో సన్మార్గంలో పయనించడానికి సరస్వతీ విద్యా మందిరం విద్యాభివృద్ధి విద్యార్థి ఉన్నతితోపాటు సన్మార్గంలో పయనించడానికి ఎంతగానో దోహద పడుతుందని వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలో శ్రీ సరస్వతీ విద్యా మందిర్ లో (ఉన్నత పాఠశాల) సామా టెక్నాలజీ ఫౌండర్ సీఈవో కట్టా సురేష్ బాబు ఆర్థిక సహాయంతో నూతనంగా నిర్మించిన పాఠశాల భవనాన్ని వారి కుటుంబ సభ్యులైన రాధా.సరోజమ్మ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం గావించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ సరస్వతీ విద్యా మందిరంలో ప్రతి విద్యార్థికి మంచి క్రమశిక్షణ గల విద్యా బోధన. ఆధ్యాత్మిక చింతన తోపాటు దేశభక్తి యొక్క గొప్పతనం. ప్రతి మనిషి సమాజంలో ఏ విధంగా ఎదగాలన్న విషయాలు తెలియజేయడం జరుగుతుందన్నారు.విద్యతో పాటు భక్తి భావాలు. సమాజంలో గౌరవ మర్యాదలు. యోగ. సాంస్కృతి కార్యక్రమాలు. క్రీడా రంగాల పట్ల శిక్షణ ఇస్తూ వారి ఉన్నతకే చేయూత నందించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులచే నిర్వహించిన యోగా కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు రామ్మోహన్ పాఠశాల అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి ,ఎన్ టి అశోక్ కుమార్, కార్యదర్శి రాధాకృష్ణ, హెడ్మాస్టర్ కె,అశోక్ కుమార్, ప్రబంధ కారిని , ఆచార్యులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .




## క్రిస్మస్ పండుగ సందర్భంగా మొక్కల పంపిణీ..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం పాపంపేట విలేజ్ లో ఉన్న బెతస్థ ప్రార్థన మందిరం నందు తల్లి పేరు మీద మొక్క నాటుదాం (ఏక్ పెడ్ మాకీ నామ్) కార్యక్రమం లో భాగంగా కేంద్రీయ విద్యాలయ విద్యార్థిని సుంకర నవని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చర్చ్ ఫాదర్ బి. మోసెస్ పాల్ పాల్గొని చర్చికి వచ్చిన ఏసు భక్తులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షించి వాటిని చెట్లగా ఎదగడానికి ఎంతో కృషి చేయాలని ఇలా చేయడం వల్ల సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ప్రకృతి పరిరక్షణ వారిమవుతామని తెలిపారు. కార్యక్రమానికి ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి కే .మహేంద్ర , జి ప్రసల్లా , లావణ్య ,జేఎన్టీయూ ఎన్ఎస్ఎస్ విద్యార్థిని జి .నందిత, సైనిక ప్యాకర్స్ అండ్ మూవర్స్ అధినేత సురేష్ పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

### – ఆసుపత్రికి తరలిస్తుండగా ఆటో బోల్తా
### – తండ్రితో పాటు మరో ముగ్గురుకి తీవ్ర గాయాలు



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం నియోజకవర్గం , గుమ్మగట్ట మండలం జె. వెంకటంపల్లి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన అభిలాష్ (19) అనే యువకుడు కొత్త ఇంటికి నీటితో క్యూరింగ్ చేస్తుండగా విద్యుత్ మోటార్ వైరు తగిలి షాక్ కొట్టడంతో అపస్మారక స్థితి కి చేరాడు. ఆ యువకుడిని రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం ఆటోలో తరలిస్తుండగా రాయదుర్గం పట్టణ శివారులోని రైల్వే గేట్ వద్ద వేగంగా వెళ్తున్న ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో అభిలాష్ దుర్మరణం పాలయ్యాడు. ఆ యువకుని తండ్రి శివన్న, ఆటో డ్రైవర్ హనుమంతరాయుడు, మరో ప్రయాణికుడు వన్నూరు స్వామి తీవ్ర గాయాల పాలయ్యారు. వారిని మరో ఆటోలో రాయదుర్గం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు , బంధువులు పెద్ద సంఖ్యలో రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలి వచ్చి కన్నీరు మున్నీరుగా విలపించడంతో ఆసుపత్రి ప్రాంగణం లో ఉన్న వారిని కలచివేసింది. ఈ ఘటనపై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం..



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని సలకం చెరువు,తరిమెల గ్రామాలలో ఆర్డీడిఎక్స్ పథకం కింద ప్రత్యేక బ్రేకర్ ఏర్పాటు చేస్తున్నందున 26న గురువారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంకాలం 4 గంటల వరకు,27న శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని మండల ట్రాన్స్ కో ఏఈ విజయ్ కుమార్ తెలియజేశారు. మండల ప్రజలు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించగలరని ఆయన మనవి చేశారు. మిగతా సమయంలో యదావిధిగా విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని తెలియజేశారు.

## సాయి విజ్ఞాన పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం 3వ రోడ్డు ఉన్న సాయి విజ్ఞాన పాఠశా లలో క్రిస్మస్ వేడుకలు ఎంతో ఆనందంగా జరుపుకున్నారు. పాఠశాల డైరక్టర్లు అయినటు వంటి ఎంపి శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు పాఠశాల ప్రిన్సిపల్ జి.లావణ్య రామ్ ఉపాధ్యాయ బృంధం పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులు ఎంతో ఉత్సంగా మేరీ మాత, ఫాదర్ జోసెఫ్,శాంతా క్లాజ్,ఏంజెల,గొర్రెల కాపరులు మొదలగు వేషధారణ లో వచ్చి అలరించారు. యేసుక్రీస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసారు.పై కార్యక్రమం లో తల్లిదండ్రులు పాల్గొని పిల్లలకు చదువులు మాత్రమే కాకుండ బిన్నత్వం లో ఏకత్వం తెలిపి అన్నీ మతాల పండుగలు వాటి యొక్క విశిష్టత తేలుపుతునందుకు పాఠశాల యజమాన్యంకి వారి కృతజ్ఞతలు తెలిపారు.




## టీచర్లకు 40 శాతం జెఎల్ ప్రమోషన్లు పునరుద్ధరించాలి.. ఆపస్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : టీచర్లకు 40 శాతం జె ఎల్ ప్రమోషన్లు పునరుద్ధరించాలని ఆపస్ రాష్ట్ర కార్యదర్శి రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక శివకృప కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రి స్వామి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యనిర్వాహక సమావేశంలో అపస్ నాయకులు మాట్లాడారు. గతంలో 302 జీ వో ప్రకారం ప్రభుత్వ ,జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు ఇంటర్మీడియట్ బోధించేందుకు జూనియర్ లెక్చరర్లు గా పదోన్నతులు ఇచ్చేవారని, తర్వాత 223 జీవో ద్వారా జూనియర్ లెక్చరర్ ప్రమోషన్లు లేకుండా చేశారని,10 శాతం నాన్ టీచింగ్ సిబ్బందికి జె ఎల్స్ గా ప్రమోషన్లను ఇస్తున్నప్పుడు, ఎన్సీటీఈ ప్రకారం బిఎడ్ అర్హత లేని కాంట్రాక్టు టీచర్లకు అవకాశం ఇస్తున్నప్పుడు అత్యంత బోధన అనుభవం కల్గిన వారికి జె ఎల్స్ గా ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. వెంటనే గతంలో ఉన్నట్లుగా 40 శాతం టీచర్లకు జె ఎల్స్ గా ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర గౌరవ సలహాదారు వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు కు రావలసిన 2500 కోట్లు ఆర్థిక బకాయిలు విడుదలకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎర్రిస్వామి మాట్లాడుతూ హై స్కూల్ ప్లస్ లను కొనసాగించి రెగ్యులర్ ప్రాతిపదికన ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హర్షవర్ధన్, జిల్లా కార్యదర్శి రమేష్,జిల్లా కార్యదర్శి వెంకటేష్, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన ఇంచార్జ్ ఈరలక్కప్ప..



రొళ్ల మేజర్ న్యూస్:మడకశిర నియోజకవర్గంలో క్రిస్మస్ పండుగ వేడుకలను జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికి వైఎస్ఆర్సిపి తరపున మడకశిర నియోజకవర్గ పార్టీ నాయకుల తరపున క్రిస్మస్ శుభాకాంక్షలు. తెలియజేసిన వారు మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ ఎస్ ఎల్ ఈరలకప్ప ,పార్టీ నాయకులు కార్యకర్తలు .

## సిఐ శివగంగాధర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన యన్‌సిసి మిత్రులు

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ గంగాధర్ రెడ్డి ని 2002-2005 బ్యాచ్ యన్.సి సి మిత్రులు బుధవారం ఘనంగా సన్మానం చేశారు, వీరు అందరు వివిధ రంగాలలో ఆంధ్రప్రదేశ్,తెలంగాణ, కర్ణాటక రాష్ట్రలలో స్థిరపడి 19 సంవత్సరాల తర్వాత కలసి వారి పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకొన్నారు, సి.ఐ శివ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ నా మిత్రులు వివిధ రాష్టాలలో స్థిరపడి ఈరోజు అందరూ తాడిపత్రి కి వచ్చి నన్ను కలవడం చాలా సంతోషం గా ఉంది అలాగే మిత్రుల అందరు ఏ ఏ రంగాలలో స్థిరపడి ఉన్నారో అందరిని అడిగి తెలుసుకొన్నారు అలాగే రాబోయే రోజులలో కూడా కుటుంబ సమేతంగా కలుద్దాం అని తెలిపారు,యన్.సి.సి మిత్రులు రమేష్ నాయక్ టీచర్ మాట్లాడుతూ స్నేహం గురించి వివిధ సందర్బంలలో జరిగిన పాత విషయాలు అన్నియు గుర్తు చేసుకో న్నారు , అలాగే సైకాలజిస్ట్ డాక్టర్ పెద్దిగారి లక్ష్మన్న మాట్లాడుతూ మిత్రులు అందరు కలసి వారి



ఆలోచనలు,భావాలను పంచుకోవడం వల్ల వారిలో ఉన్న మానసిక సమస్యలను దూరం చేసుకోవచ్చు అని తెలిపారు, జావీద్ మాట్లాడుతూ స్నేహం యొక్క గొప్పతనం,స్నేహం యొక్క లాభాలు గురుంచి తెలిపారు.ఈ కార్యక్రమంలో రఘుబాబు, డోన్ మహేష్, రసూల్, ఆర్. మహేష్,జాకీర్, మనోహర్, రామకృష్ణ, షేక్ షావలి, రంగస్వామి, మహమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## తక్షణం 12వ వేతన కమిషన్‌ను నియమించి 30శాతం ఐఆర్ ప్రకటించాలి..

### - ఏపీటీఎఫ్ 1938 డిమాండ్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : తక్షణం 12వ వేతన కమిషన్ నియమించి 30 శాతం ఐఆర్ ప్రకటించాలని ఏపీటీఎఫ్ 1938 జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఉపాధ్యాయ భవన్ లో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 అనంతపురం జిల్లా సబ్ కమిటీ సమావేశం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కె. కులశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా సబ్ కమిటీలో ఖాళీగా ఉన్న స్థానాల్లో జిల్లా కార్యదర్శిగా నగర శాఖ నుండి అశోక్ నాయక్ ని, జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా తిరుపాల్ నాయక్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం చిత్తశుద్ధితో పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు.




కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫీ, జిల్లా అదనపు కార్యదర్శి ఆంజనేయులు నాయక్, సీనియర్ నాయకులు వెంకట రెడ్డి, ఐపియ జాతీయ కౌన్సిలర్ సత్యప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు వజీర్ భాష, సాయినాథ్ రెడ్డి, అశోక్ నాయక్, తిరుపాల్ నాయక్, జయరాం నాయక్ పాల్గొన్నారు.

## రేపు కరి బసవ రాజేంద్ర స్వాముల పుణ్యారాధన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠం సింహాసనాదీశ్వరులు మొదటి పీఠాధిపతి శ్రీ జగద్గురు కరి బసవ రాజేంద్ర మహా స్వాముల కృపతో ఏడవ పీఠాధిపతి శ్రీకరిబసవ రాజేంద్ర మహాస్వముల 33వ పుణ్యారాధన పూజా కార్యక్రమం జరగనున్నట్లు గవి మఠం సహాయ కమిషనర్, మేనేజర్ రాణి తెలిపారు. ఈ సందర్భంగా పుణ్యారాధన వివరాలను గవి మఠం సహాయ కమిషనర్ రాణి విలేకరులకు వెల్లడించారు. గౌరీ మఠం 8వ పీఠాధిపతులు చన్న బసవ రాజేంద్ర స్వాముల ఆధ్వర్యంలో మహాక్రతువు జరగనున్నట్లు చెప్పారు. 2024 డిసెంబర్ 27 శుక్రవారం ఉదయం 9 నుండి 10.30 గంటల వరకు శ్రీ గణపతి పూజ, రుద్రాభిషేకం జరుగునని తెలిపారు. తదుపరి భక్తులకు మహాత్ముల వారి దివ్య ఆధ్యాత్మిక సందేశ బోధనల ఉపదేశం ఉండునని వివరించారు. తదుపరి భక్తులకు మహాగణారాధన ( అన్నదానం) జరగనున్నట్లు తెలిపారు.

## నేడు శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని చెరువు కట్ట దగ్గర వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు నేడు గురువారం శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షులు నాగభూషణం సుబ్రమణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఉదయాన్నే ప్రియా అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తికి చెరువు నందు వసంతోత్సవ కార్యక్రమం నిర్వహించి వివిధ అభిషేకాలు హెూమాలు అన్నదాన గది ప్రారంభోత్సవం శ్రీ అయ్యప్ప స్వామి గురుబేత్తం పూజలు సాయంత్రం ఐదు గంటలకు పట్టణ పురవీధుల గుండాయప్ప స్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు శ్రీ అయ్యప్ప స్వామి అన్నదాన సమితి ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్ తెలిపారు. భక్తాదులు ఈ గ్రామంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## విద్యుత్తు చార్జీల భారం వైయస్ జగన్ నిర్వాకమే



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు గత తెదేపా పాలనలో ఎన్నో రకాల విద్యుత్ సంస్కరణలు అమలు చేసి రాష్ట్రానికి 2019లో మిగులు విద్యుత్తు అందిస్తే, అనంతరం అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం అనుసరించిన అస్తవ్యస్త విధానాల నిర్వాహకంతో ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు విద్యుత్ చార్జీల భారాన్ని భరించే పరిస్థితి నెలకొందని, తమ చేతకానితనాన్ని కూటమి ప్రభుత్వంపై నెట్టడం దుర్మార్గపు చర్యగా తెదేపా మండల కన్వీనర్ విజయభాస్కర్, మండల మండల కార్యదర్శి జంగడి గోవిందు, రాష్ట్ర ఇరిగేషన్ మాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం, మాజీ సర్పంచ్ ఎర్రగుంట్ల వెంకటేశులు ,మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, పార్టీ ఎస్సీ విభాగం నాయకులు వరప్రసాద్, వార్డు సభ్యులు రామాంజనేయులు మండిపడ్డారు. బుధవారం విద్యుత్ చార్జీల భారాన్ని కూటమి ప్రభుత్వానికి ఆపాదిస్తూ వైకాపా డిసెంబర్ 27 వ తేదీ తలపెట్టిన ధర్నా కార్యక్రమం పై వారు మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టే ధర్నా కార్యక్రమాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైకాపా పాలనలో వైఎస్ జగన్ పది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ.28వేలకోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని మోపారని విమర్శించారు. మైలవరం సోలార్ ప్లాంట్ పై దాడి చేసి ధ్వంసం చేసిన చరిత్ర జగన్ ప్రభుత్వానికే దక్కుతుందని, చట్టవిరుద్ధంగా పీపీఏ లను రద్దు చేసి నష్టపరిచి వారి ఆత్మస్థైర్యం దెబ్బతీశారని దుయ్యబట్టారు. అలాకాకుండా వారి విధానాలను ప్రోత్సహించి ఉంటే వారు మరో 10 వేల మెగావాట్ల ప్లాంటును ఉత్పత్తిలోకి తెచ్చి ఉండేవారని గుర్తు చేశారు. జగన్ అనాలోచిత, అస్తవ్యస్త, కక్ష సాధింపు, స్వార్థపూరిత విధానాలే రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెరిగేందుకు కారణమని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో వైయస్ జగన్ ఏపీ ఈ ఆర్ సి ద్వారా కోర్టుకు వెళితే దాని మూలంగా ఇచ్చిన ఉత్తర్వులే విద్యుత్ చార్జీల భారానికి కారణమని, విద్యుత్ చార్జీలు పెరిగేందుకు కూటమి ప్రభుత్వమే కారణమని ధర్నాలకు, రాస్తారోకోలకు దిగడం తమ దిగజారుడు విధానాలకు నిదర్శనమని ఆక్రోశించారు. విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ వైకాపా డిసెంబర్ 27వ తేదీ ధర్నాకు పిలుపునివ్వడం సిగ్గుచేటు అన్నారు. అనవసరమైన ధర్నాలు రాస్తరోకోలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తే వాటిని అడ్డుకునేందుకు తెదేపా సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా ఎం రామాంజనేయులు, చంద్ర బోస్, కురుబ రమేష్, శంకర సుదర్శన్, నిమ్మల ప్రసాద్, తాజుద్దీన్, ప్రభాకర్, ఈడిగ వేణు గౌడ్, వడ్డే లాలు స్వామి, వడ్డే శివ శంకరయ్య, ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.